ANDHRA JYOTI, Vijayawada. Regd. No. 378 ★★★ Telephone: 1343

చందాలేట్లు

	వెలంలోపలా	బయటపలా
	రు. కా.	రు. కా.
సంవత్సరానికి	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	15.50
మూడు మాసాలకు	7.00	7.90
ఒక మాసానికి	2.40	2.65

వర్తమానాలకు మేనేజర్ :
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

120310

ప్రాసెస్ బ్లాకులు
అర్టోన్, లైన్ బ్లాకులు
సకాలంలో చేయియ్యగలము
సమాచారం కొరకు వ్రాయండి :
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

సంపుటి 3 :: సంచిక 301 | విజయవాడ, మే 14, 1963 మంగళవారం | 6 పేజీలు :: 7 నయాపైసలు

రాష్ట్రంలో 125 వేల టన్నుల బియ్యం సేకరణకు ఏర్పాట్లు

ఈ మేరకు ప్రభుత్వం మిల్లర్లతో ఒప్పందాలను కుదుర్చుకొన్నట్టు అధికార ప్రతినిధి ప్రకటన

ధాన్యం ధర క్వింటాల్‌కు రు. 1.50 మాత్రమే పెరిగిందట

సర్కారు జిల్లాలలో రెండవ పంట మెరుగుగా వున్నట్టు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మే 13—

భారత ప్రభుత్వానికి సరఫరా చేయవలసివున్న 125000 టన్నుల బియ్యం సేకరణకై రాష్ట్ర ప్రభుత్వం మిల్లర్లతో ఒప్పందాలను కుదుర్చుకొన్నదని ప్రభుత్వ ప్రతినిధి నే డిక్కడ తెలియజేశారు.

ఈ 1,25,000 టన్నుల సరకులో 70 వేల టన్నులను ప్రభుత్వం వివిధ వంపిణీ కేంద్రాలకు తరలించినదని ఆయన అన్నారు

ప్రస్తుతం బియ్యం, ధాన్యం ధరలలో చెప్పుకోదగినంత పెరుగుదల ఏమీలేదని. క్వింటాలుకు 150 నయాపైసల పెరిగి నప్పటికి ఈ కాలంలో అది సహజమని ఆయన చెప్పారు.

సర్కారు జిల్లాలలో మొదటిపంట నూటికి 25 పంతులవరకు సరిగా పండకపోయినప్పటికి రెండవపంటను గురించి సంతృప్తికరమైన వార్తలు వస్తున్నవని ఆయన అన్నారు.

(కేంద్ర ప్రభుత్వానికి 250 వేల టన్నుల బియ్యాన్ని సప్లయి చేయడానికి మిల్లర్లు ఇదివరకే అంగీకరించారు. ఇందులో 60 శాతం వరకు సరఫరాకూడా అయింది.)

రాష్ట్రంలో మామిడికాయల పంట 80 శాతం తగ్గుదల

రాష్ట్రంలో మామిడికాయల పంట నూటికి 80 పంతులు తగ్గిపోయినదని, వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడమే దానికి కారణమని అధికార ప్రతినిధి తెలియజేశారు. మామూలుగా రాష్ట్రంలో ప్రతి ఏడాది అయిదు లక్షల టన్నుల మామిడికాయలు లభ్యమయ్యేవని ఆయన అన్నారు

ఆర్థిక సౌష్ఠవంపైనే దేశ సౌష్ఠవం ఆధారపడివుంది

ఇరాక్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పాటు

బీరూట్, మే 13— గత శనివారంనాడు రాజీనామా చేసిన ఇరాక్ ప్రధాని మేజర్ జనరల్ అహమ్మద్ హసన్ బాకర్ కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినట్టు బాగ్దాద్ రేడియో నేడు ప్రకటించింది.

రాష్ట్రంలో చక్కెర కొరత నివారణకు చర్యలు

కోటాలో సగభాగాన్ని జూన్ 1 వ తేదీన విడుదల చేయడానికి ప్రభుత్వ నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మే 13—

రాష్ట్రంలో పంచదార కొరతను నివారించడానికి వచ్చే నెల నుంచి నెల వారి కోటాలో సగభాగాన్ని ఒకేసారి విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించినది.

పంచదార కోటాలను సకాలంలో విడుదల చేయక పోవడం మూలంగా పంచదార కొరత ఏర్పడుతున్నదని ప్రభుత్వ ప్రతినిధి నే డిక్కడ పత్రికా విలేకరులతో చెప్పారు.

ఇంతవరకు నెలవారి కోటాలను బాలుగు దఫాలుగా ప్రభుత్వం విడుదల చేస్తున్నది. అయితే ప్రతినెలా మొదటి తేదీన నెలవారి కోటాలో నూటికి ఇరవయి అయిదు వంతు యుక్తమని ప్రభుత్వ ప్రతినిధి వివరించారు

మిగిలిన సగభాగం పంచదార కోటాను, రెండు భాగాలుగా విభజించి, ఆ నెలలో పదవ తేదీన ఒక భాగాన్ని, 20 వ తేదీని మిగిలిన వంతు కోటాను విడుదలచేస్తారని ప్రభుత్వ ప్రతినిధి పేర్కొన్నారు.

పంచదార కొరత కృత్రిమమయినదని, అనలు వాస్తవంగా మనకు 7,500 టన్నుల పంచదార అవసరమని, అయినా ప్రభుత్వం నెలకు ఎనిమిదివేల టన్నుల పంచదారను ప్రతినెల విడుదల చేస్తున్నదని, అవసరాలను మించి ప్రభుత్వం పంచదారను మార్కెట్టుకు విడుదల చేస్తున్నదని ఆయన వివరించారు.

అదనంగా చెరకు అరించడానికి నిజాం పంచదార ఫ్యాక్టరీకి అనుమతి యిచ్చినట్టు ఆయన పేర్కొనారు.

మన రాష్ట్రానికి విడుదల చేయు ఎనిమిది వేల టన్నులలోను, 5400 టన్నుల

(మిగతా 2 వ పేజీలో)

బ్రిటన్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు

లేబర్ పార్టీకి మరికొన్ని విజయాలు

లండన్, మే 13—బ్రిటన్‌లో స్థానిక సంస్థలకు జరుగుతున్న ఎన్నికలలో లేబర్ పార్టీ మరికొన్ని విజయాలు లభించాయి.

మొన్న జరిగిన ఎన్నికలలో అదనంగా కొమ్మిది స్థానిక సంస్థలలో తమకు మెజారిటీ స్థానాలు లభించినట్టు లేబర్‌పార్టీ ప్రధాన కార్యాలయం నిన్న ఉదయం ప్రకటించింది.

ఇది ఇలా వుండగా లండన్ నమీపంలో వున్న అర్పింగ్టన్ కౌన్సిల్‌లో లిబరల్ పార్టీ వారు తిరిగి మెజారిటీ స్థానాలు గెలుచుకొందారు.

అందరూ
జాతీయ గీతం పట్ల
భక్తి చూపటం గౌరవమైన విషయం
క్రమశిక్షణతో మెలగండి
సినిమాహాల్స్‌లో సాయంకాల ప్రదర్శన లనంతరం
జాతీయ గీతాలాపన పూర్తి అయ్యేవరకు
కదలకుండా నిలబడండి
న. పా. సం. శా., ఆం. ప్ర.

ఒక్క రాత్రిలో మీరు కనీ వినీ ఎరుగనటువంటి అద్భుత కార్యక్రమం!
తెలుగు చలనచిత్రరంగంలోని మేటి తారలందరూ
మిమ్ములను ఆనందపరవశులను చేయడానికి వస్తున్నారు!!

16-5-1963 విజయవాడ (గాంధి మునిసిపల్ హైస్కూలులో)
17-5-1963 హైదరాబాద్ (ఫతేమైదాన్‌లో)
18-5-1963 కర్నూలు (కాశిరెడ్డి వెంకటరెడ్డి స్త్రీల కళాశాలలో)

సాయంకాలము 7 గంటలకు ప్రారంభం

కార్యక్రమంలో ఈ క్రింది అంశాలు వున్నాయి:

పరిచయ వాక్యాలు :	శ్రీ యన్. టి. రామారావు
"దేశంకోసం" [నాటిక] రచన : శ్రీ పింగళి నాగేంద్రరావు	నటులు : శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, శ్రీమతి ఎస్. జానకి, కుమారి కృష్ణకుమారి, శ్రీమతి సూర్యకాంతం, శ్రీ ఎం. లింగమూర్తి, శ్రీ టి. వి. రమణారెడ్డి, శ్రీ మిక్కిలినేని
"అజ్ఞాత వీరులు" [నాటిక] రచన : శ్రీ పాలగుమ్మి పద్మరాజు	నటులు : శ్రీ ఎస్. వి. రంగారావు, శ్రీమతి సావిత్రి, శ్రీమతి కన్నాంబ, శ్రీ కె. జగ్గయ్య
"రక్త తర్పణ" [నాటిక] రచన : శ్రీ కె. జగ్గయ్య	నటులు : శ్రీ కె. జగ్గయ్య, కుమారి జమున, శ్రీ గుమ్మడి, శ్రీమతి లక్ష్మీరాజ్యం, శ్రీ పద్మనాభం
"దొంగాటకం" [నాటిక]	నటులు : శ్రీ రేలంగి, శ్రీమతి గిరిజ, శ్రీ పేకేటి
"దేశభక్తి" [నాటిక]	నటులు : శ్రీ కాంతారావు, శ్రీ రాజనాల, శ్రీ సత్యనారాయణ
నృత్యం	శ్రీమతి రాజసులోచన
మ్యాజిక్ ప్రదర్శనం	శ్రీ టి. వి. రమణారెడ్డి
పాటలు	శ్రీ ఘంటసాల, శ్రీ కె. రఘురామయ్య



ఈ ప్రదర్శనంవల్ల వసూలైన మొత్తం జాతీయ రక్షణనిధికి సమర్పించబడుతుంది

హైదరాబాద్ ప్రదర్శనం ప్రవేశ రుసుము : రు. 100, రు. 25, రు. 10, రు. 5, రు. 3.

1963 మే 1 వ తేదీ తర్వాత టిక్కెట్ల వెలకు పది రెట్ల విలువగల జాతీయ రక్షణ పత్రాలను కొన్నవారికి టిక్కెట్లు ఉచితంగా లభించును.

తపాలా శాఖ వారు హైదరాబాద్ ఫతేమైదాన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటరువద్ద రక్షణ పత్రాలను కొనుగోలు చేయవచ్చును.

టిక్కెట్లు లభించు చోటు : ఉత్సవ నిర్వహణ కార్యాలయం, ఫతేమైదాన్ టెలిఫోన్ నెం : 35468

ఉత్సవం అర్గనైజర్లు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా రక్షణ సమితి.

1963 మే 14 మంగళవారం
శ్రీశోభకృత్నామసంవత్సర
వైశాఖ బహుళ పంచమి
పంచమి : ఉ॥ 7-19
ఉత్తరాషాఢ : రా॥ 8-26
వర్జ్యం: పగ 10-49నుంచి 12-30వరకు
దుర్ముహూర్తం: 8-24 నుంచి 9-12 వరకు
1963 మే 15 బుధవారం
శ్రీశోభకృత్నామసంవత్సర
వైశాఖ బహుళ షష్ఠి
షష్ఠి : ఉ॥ 7-43
క్రమణం : తె॥ 4-10
వర్జ్యం: ఉ॥ 7-42 నుంచి 9-20 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

అమానుషం!

జాతి వివక్షకు సంబంధించినంత వరకు అమెరికా దక్షిణ రాష్ట్రాలకు, దక్షిణాఫ్రికాకు భేదం క్రమంగా సమసిపోతున్నదని ఇటీవల అలబామాలో జరుగుతున్న సంఘటనలు రుజువు చేస్తున్నవి. కొన్నేళ్ళ క్రిందట లిటిల్‌రాక్, గత సంవత్సరం మిసిసిపీ—అమెరికన్ చరిత్రకు మాయని మచ్చగా తయారైన ఈ జాబితాలో కొత్తగా చేరింది బర్మింగ్‌హామ్ నగరం.

మార్టిన్ లూథర్ కింగ్ నాయకత్వాన బర్మింగ్‌హామ్ నీగ్రోలు కొన్ని వారాలుగా తమ పౌరస్వత్వాలకోసం శాంతియుత సత్యాగ్రహం జరుపుతున్నారు. తెల్లవారు ఉపయోగించే మార్కెట్లు, హోటళ్ళు, విద్యాలయాలు మొదలైనవాటిలో తమకుకూడా ప్రవేశం వుండాలని వారి ఆందోళన. అలబామా రాష్ట్రప్రభుత్వం నీగ్రోల ఆందోళనను అణచివేయడానికి అమానుషమైన విధానాలవలంబించింది. స్కూలు పిల్లలతో సహా వేలాది నీగ్రో స్త్రీ, పురుషులతో జైళ్ళను నింపివేసింది. ఒకానొక ఘట్టంలో పోలీసులు అల్సేషియన్ కుక్కలను నీగ్రో ప్రదర్శకులపై ఉసికొల్పడం, చిమ్మన గొట్టాలతో నీటిని ప్రయోగించడం వంటి దారుణ చర్యలకు సయితం పాల్పడ్డారు. అయినా, నీగ్రోలు శాంతియుతంగానే తమ పోరాటం సాగించారు.

చివరకు నీగ్రోల పేటలో శ్వేత జాతీయులు బాంబులు ప్రేల్చడంతో నీగ్రోలు రెచ్చిపోయి అల్లరులకు దిగడం జరిగింది. పరిస్థితి అదుపు తప్పిపోతున్న ఈ ఘట్టంలో ప్రెసిడెంట్ కెనెడీ జోక్యం కలిగించుకొనక తప్పలేదు. బర్మింగ్‌హామ్‌లో ఉద్రిక్తతలను అదుపులోకి తేవడానికి అవసరమైన అన్ని చర్యలను గైకొనగలనని ఆయన మొన్న ప్రకటించడమే గాక, ఆ నగరానికి ఫెడరల్ సైన్యాలనుకూడా పంపించారు.

నీగ్రో నాయకుడు మార్టిన్ లూథర్ కింగ్ గాంధీజీ సిద్ధాంతాలలో గాఢ విశ్వాసం గల వ్యక్తి. అల్ప సంఖ్యాకులు, నిరాయుధులు అయిన నీగ్రోలు తమ హక్కులను శాంతియుత సత్యాగ్రహంద్వారానే సాధించుకొనగలరని ఆయన నమ్మకం. అయితే, సాధారణ మానవత్వంకూడా లోపించిన అలబామా శ్వేత జాతీయులపై ఆయన సత్యాగ్రహ విధానం పని చేయలేకపోయిందని మొన్నటి వాటి దౌర్జన్య కాండే విదితం చేస్తున్నది.

హింసకు ప్రతిహింసగాగాక నీగ్రోలు కూడా దౌర్జన్యకాండకు దిగి పరిస్థితులు మరింత వికృత రూపం ధరించకముందే ఫెడరల్ ప్రభుత్వం జోక్యం చేసుకొనడం అవసరం. ఈ కర్తవ్యాన్ని నిర్వర్తించడానికి ప్రెసిడెంట్ కెనెడీ కృత నిశ్చయులై వున్నారనడానికి ఆయన ఫెడరల్ సేనలను బర్మింగ్‌హామ్ పరిసరాలకు పంపించడమే నిదర్శనం. నీగ్రో హక్కుల రక్షణకు నిరుడు మిసిసిపీలో పంపిన రాష్ట్ర సేనలకు వ్యతిరేకంగా వాటిని ప్రయోగించడానికి సయితం ఆయన వెనుదీయరాదు.

అమెరికా దక్షిణ రాష్ట్రాలలో తరుచుగా జరుగుతున్న జాతి విద్వేష సంఘటనలు మొత్తం దేశానికి అప్రతిష్ఠాకరంగా తయారవుతున్నవి. అమెరికన్ రాష్ట్రాలకు రాజ్యాంగ రీత్యా కొన్ని ప్రత్యేక హక్కులుండవచ్చు. అయినా, ఆ హక్కుల పేరిట మొత్తం దేశానికే తీరని కళంకం ఆపాదింపగల చర్యలకు వాటిని పాల్పడనివ్వడం సమర్థనీయం కాదు. ఎంత తీవ్ర చర్యలకైనా సిద్ధపడి వాటిని సన్మార్గానికి త్రిప్పవలసిన బాధ్యత ఈనాడు కెనెడీ ప్రభుత్వంపైన వున్నది.

హైటి ప్రవాస ప్రభుత్వం

ఏర్పాటు చేసినట్టు అయిగురు నాయకుల ప్రకటన

సాన్ జువాన్ (ప్యార్టోరికో) మే 13— హైటికి చెందిన రెండు రాజకీయ పక్షాల వారు తాము ఒక ప్రవాస ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినట్టు నిన్న యిక్కడ ప్రకటించారు.

ఈ ప్రకటనపై తాయిడియోజిన్, డేనియల్ నిగ్నాట్‌లతో సహా అయిదుగురు సంతకాలు చేశారు.

హైటి ఓటర్లలో నూటికి 80 వంతుల మంది తమను బలపరుస్తున్నారని ఆ రెండు రాజకీయ పక్షాల వారు చెప్పుకొంటున్నారు.

ఈ ప్రవాస ప్రభుత్వం కమ్యూనిస్టు వ్యతిరేకమని హైటిలో తొమ్మిది మాసాలలో ఎన్నికలు జరుపుతామని ఆ నాయకులు ప్రకటించారు.

తమ ప్రభుత్వాన్ని ఇతర దేశాలు వెంటనే గుర్తించాలని ఆ ప్రవాస ప్రభుత్వం కోరుతున్నది.

హైటికి డెమొక్రిటిక్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ హెచ్చరిక

శాంటోడామింగో, మే 13—పోర్టు-ఆఫ్-స్పెన్స్‌లోని తమ దౌత్య కార్యాలయంపై కాల్పి, దాని నిబ్బందిపై కాని దాడి చేసినా, లేక అక్కడ వున్న 22 మంది రాజకీయ నిర్వాసితులను ఎట్టి హానిచేసినా హైటిపై తాము దాడి చేయగలమని డొమినికన్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ మొన్న హెచ్చరించారు.

హైటి నుంచి అమెరికన్ పౌరుల నిష్క్రమణ

హైటి నిబంధన స్వచ్ఛందం వెళ్ళాలని కోరి చేశారు.

అమెరికన్ పౌరులందరినీ విమానాల ద్వారా రేపటి నుంచి తరలించగలమని అమెరికా విదేశాంగ శాఖ కార్యాలయం మొన్న ప్రకటించింది.

అలబామాలో జాతివివక్ష
అల్లరుల నిరోధానికి
ప్రెసిడెంట్ కెనెడీ చర్య

బర్మింగ్‌హామ్ ప్రాంతానికి సేనల తరలింపు

బర్మింగ్‌హామ్, మే 13—

జాతి వివక్షణ సమస్యపై గత శనివారం రాత్రి జరిగిన హింసాత్మక చర్యలు తిరిగి సంభవించకుండా నిరోధించే నిమిత్తం అమెరికా ఫెడరల్ సేనలు నేడు అల్బామా రాష్ట్రంలో ప్రవేశించాయి.

ఈ సేనలు ఇక్కడకు 80 మైళ్ళ దక్షిణంగా వున్న మాక్స్‌వెల్ వైమానిక స్థావరంలోను, 55 మైళ్ళ తూర్పుగావున్న ఫోర్ట్ మాక్లెల్లాన్ లోను తమ శిబిరాలు ఏర్పాటు చేసుకొన్నవి. మిగిలిన సేనలు అల్బామా రాష్ట్రం వెలుపల వున్నవి.

ఈ దక్షిణాది రాష్ట్రంలో శాంతి భద్రతలను రక్షించడానికి, అక్కడి పౌరుల ప్రాణాలను కాపాడడానికి అవసరమైన చర్యలన్నింటినీ తీసుకొనడానికి ఆ సేనలు సిద్ధంగా వున్నవి.

ప్రెసిడెంట్ కెనెడీ ప్రకటన

వర్ణ వివక్షణ సమస్యపై అల్లర్లు జరుగుతున్న బర్మింగ్‌హామ్ సమీపంలోకి సేనలను పంపవలసిందిగా అధికారులకు ఉత్తర్వులు జారీ చేసినట్టు ప్రెసిడెంట్ కెనెడీ నిన్న రాత్రి వాషింగ్టన్‌లో ప్రకటించారు.

ఆ నగరంలో పరిస్థితిని గురించి అటార్నీ జనరల్ రాబర్ట్ కెనెడీతో చర్చలు జరిపిన తర్వాత ఆయన పై ప్రకటన చేశారు.

పత్రికా విలేకరుల సమక్షంలో ఆయన చేసిన ప్రకటనలో బర్మింగ్‌హామ్ నగరంలో అల్బామా నేషనల్ గార్డ్‌కు చెందిన సైనికులు కూడా సిద్ధంగా వుండాలని తాను ఉత్తర్వులు జారీ చేసినట్టు వెల్లడించారు.

బర్మింగ్‌హామ్ పౌరులతో సంప్రదించడానికి అక్కడకు వెళ్ళవలసిందిగా అసిస్టెంట్ అటార్నీ జనరల్ బర్క్ మార్షల్‌ను కెనెడీ ఆదేశించారు.

బర్మింగ్‌హామ్ నీగ్రోలను, శ్వేత జాతీయులైన వర్తకుల మధ్య స్వల్పకాలిక ఒప్పందం కుదర్చడంలో మార్షల్ తోడ్పడ్డారు.

బర్మింగ్ హామ్‌లో ఉద్రిక్త పరిస్థితులను అదుపులోపెట్టే నిమిత్తం అవసరమైన చర్యలను తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని ప్రెసిడెంట్ ప్రకటించారు.

గత శనివారంనాడు బర్మింగ్‌హామ్‌లో జరిగిన సంఘటనల వల్ల ఆయన తీవ్రఆందోళన వ్యక్తపరిచారు.

రెవరెండ్ మార్టిన్ లూథర్ కింగ్ సోదరుని ఇంటిపైన, ఒక హోటలు పైన బాంబులు వేయడం అత్యంత తీవ్రమైన చర్య అని ఆయన అన్నారు.

బర్మింగ్‌హామ్‌లో శాంతి భద్రతలను పరిరక్షించడానికి, అక్కడి పౌరుల ప్రాణాలను కాపాడడానికి ప్రభుత్వం తన చర్యలను తీసుకొంటుందని కెనెడీ ఉద్ఘాటించారు.

నీగ్రోలను, శ్వేత జాతీయులకు మధ్య కుదిరిన ఒప్పందాన్ని ఒక వర్గానికి చెందిన కొద్దిమంది అతివాదులు భగ్నపరచడాన్ని ప్రభుత్వం ఆమోదించజాలదని ఆయన స్పష్టం చేశారు.

బర్మింగ్‌హామ్ పౌరులు తమ నాయకులు కుదుర్చుకొన్న ఒప్పందానికి అనుగుణంగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శనివారం రాత్రి జరిగిన సంఘటనలు పునరావృత్తం కాదని ఆయన అన్నారు.

మార్షల్ వెంటనే బర్మింగ్‌హామ్ తిరిగి వచ్చి అక్కడ వున్న న్యాయశాఖోద్యోగులతో కలసి చర్చలు జరపాలని ఆయన ఆదేశించారు.

బర్మింగ్‌హామ్ సమీపంలోకి సేనలను పంపవలసిందిగా రక్షణ మంత్రి మక్‌నమారాకు ప్రెసిడెంట్ కెనెడీ ఉత్తర్వు జారీ చేశారు.

బర్మింగ్‌హామ్ ప్రజలు తమకుతాముగా శాంతి భద్రతలను కాపాడుకొనడం ద్వారా విదేశాంగ శాఖ కార్యాలయం మొన్న ప్రకటించింది.

సంకుచిత స్వభావులు

సభలలో కరతాళ ధ్వనులు చేసేవారిపై ప్రధాని వ్యాఖ్య

లక్నో, మే 13— ప్రధాని నెహ్రూ నిన్న ఇక్కడ ఉత్తర ప్రదేశ్ ఆర్య ప్రతినిధి సభ వజ్రోత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తూ, తన ప్రసంగం సమయాలు మధ్యలో కరతాళ ధ్వనులు చేసేవారు "సంకుచిత స్వభావం" కలవారని అన్నారు.

శ్రీ నెహ్రూ తన ప్రసంగంలో గీతను గురించి ప్రస్తావించి, అర్జునుడికి శ్రీకృష్ణ భగవాను డిచ్చిన సందేశాన్ని వివరిస్తున్న సమయంలో ప్రేక్షకులలో కొంత మంది తప్పట్లు కొట్టారు.

ఇలా మధ్యలో కరతాళ ధ్వనులకు తాను యిష్టపడనని, అలా చేసే వారిని సంకుచిత స్వభావులుగా తాను పరిగణిస్తానని ఆయన అన్నారు.

అర్జెంటీనాలో ముగ్గురు మంత్రుల రాజీనామా

బ్యూనోస్ ఎయిర్స్, మే 13—అర్జెంటీనా మంత్రివర్గంలో నిన్న రాత్రి ముగ్గురు మంత్రులు రాజీనామా చేయడంతో ప్రెసిడెంట్ జోసమారియాగైదో ప్రభుత్వానికి తీవ్ర సంక్షోభం ఏర్పడింది.

దేశంలో ఎన్నికలు జరిగే వరకు తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి వీలుగా మొత్తం మంత్రి వర్గం రాజీనామా చేస్తుందని ప్రభుత్వ వర్గాలవారు ఊహించారు.

కెనడా మంత్రులతో చర్చలకు శ్రీ టి.టి.కె. అట్టావా ఆగమనం

అట్టావా, మే 13—

ఇండియా రక్షణ, ఆర్థిక సమన్వయ శాఖామంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి కెనడియన్ మంత్రులతో రెండు రోజులపాటు చర్చలు జరిపే నిమిత్తం నిన్న రాత్రి ఇక్కడకు వచ్చారు.

శ్రీ కృష్ణమాచారితోపాటు ఇండియా విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ ఎం. కె. దేశాయ్ కూడా వచ్చారు. కెనడాలోని భారతీయ దౌత్య ప్రతినిధి శ్రీకంఠశేఖర్ వీరికి స్వాగతమిచ్చారు.

శ్రీ టి. టి. కె. నేడు కెనడా కొత్త ప్రధాన మంత్రి శ్రీ లెస్టర్ పియర్సన్‌ను, విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ పాల్ మార్టిన్‌ను, రక్షణ ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ చార్లెస్ డ్రూరీను, విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ నార్మన్ రాబర్ట్‌సన్‌ను కలుసుకొని చర్చలు జరుపుతారు.

జాతీయ పరిశోధన సమితిని కూడా ఆయన సందర్శిస్తారు.

శ్రీ కృష్ణమాచారి రేపు రక్షణ మంత్రి శ్రీ పాల్ హెల్లీర్‌తో సంభాషణలు జరుపుతారు. ఆ తర్వాత ఒక పత్రికా గోష్ఠిలో పాల్గొంటారు.

శ్రీ కృష్ణమాచారి అట్టావా సందర్శన సుహృన్నైత్రి పూర్వకమైనదేకాని, సైనిక సహాయాన్ని గురించి సమగ్రమైన సంప్రతింపులు జరపడానికి ఉద్దేశించినదికాదని అభిప్రాయపడుతున్నారు.

అయినా ఇండియా రక్షణ కృషికి, ఆర్థికాభివృద్ధికి కెనడా చేసే సహాయాన్ని గురించి శ్రీ టి. టి. కె. కెనడా కొత్త ప్రభుత్వంతో సాధారణమైన చర్చలను జరపవచ్చునని తెలుస్తున్నది.

నాసా ఒప్పందంలో ఒక భాగంగా కెనడా ఇండియాకు 65 లక్షల డాలర్ల విలువగల విమానాలను, శీతాకాలపు దుస్తులను, ఎలక్ట్రో లైటిక్ కిట్‌ను సమకూర్చి చేసింది.

లావోస్‌లో ప్రస్తుత పరిస్థితి

ప్రమాదభరితమైనదని శ్రీ దినేష్ సింగ్ వ్యాఖ్య

రంగూన్, మే 13—లావోస్ ప్రస్తుత పరిస్థితి ప్రమాదభరితమైనదని ఇండియా విదేశాంగ వ్యవహారాల శాఖ ఉపమంత్రి శ్రీ దినేష్ సింగ్ నిన్న ఇక్కడ అన్నారు.

ఆయన ప్రస్తుతం అసియన్ దేశాలలో పర్యటిస్తున్నారు.

శ్రీ సింగ్ ఇక్కడ పత్రికలవారితో ప్రసంగిస్తూ లావోస్ తటస్థ ప్రభుత్వం ఆక్కడ పరిస్థితి మెరుగుపరచగలదన్న ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

కాశ్మీర్ సమస్యపై ఇండియా-పాకిస్తాన్ సంభాషణలను గురించి మాట్లాడుతూ ఈ విషయంలో మధ్యవర్తిత్వాన్ని ఇండియా ఆమోదించే ప్రశ్న లేదని ఆయన ఉద్ఘాటించారు.

భారత-చైనా సరిహద్దు వివాదంలో ఇండియా చైనాని విమర్శించడానికి మీద ఈ పర్యటన జరుపుకున్నారా అని ప్రశ్నించగా తన పర్యటన సుహృద్భావ పర్యటన మాత్రమేనని ఆయన సమాధానమిచ్చారు.

ఇరాక్, సిరియన్ మంత్రివర్గాల రాజీనామా

ఈజిప్టుతో యూనియన్‌కు వ్యతిరేకంగా బాతిస్ట్‌లు జరిపిన కుట్ర అని కయిరో భావన

కయిరో, మే 13—

ఇరాక్, సిరియన్ మంత్రివర్గాలు దాదాపు ఒకేసారి రాజీనామా చేయడం ఈజిప్టు, సిరియా, ఇరాక్‌లతో సమైక్య అరబ్ యూనియన్ ఏర్పాటు చేయవలెనన్న ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ బాతిస్ట్‌లు జరిపిన కుట్ర అని ఇక్కడ అధికార వర్గాలవారు వ్యాఖ్యానిస్తున్నారు.

ఒకప్పుడు యూనియన్‌కు నాయకునిగా పేరుగాంచిన కర్నల్ సామి అల్‌జాంది తన వైఖరిని మార్చుకొన్నారని యూనియన్‌కు బాతిస్టులు జరుపుతున్న రాజకీయ పోరాటంలో అగ్రగామిగా వున్నారని ఈజిప్షియన్ వర్గాలవారు చెబుతున్నారు.

సిరియా, ఇరాక్‌లలోని బాతిస్టులు తమకు తాముగా ఒక యూనియన్‌గా ఏర్పడే అవకాశాలను త్రోసిపుచ్చజాలమని పరిశీలకులు భావిస్తున్నారు.

డమాస్కస్ యూనివర్సిటీ అవరణలో విద్యార్థులు ప్రదర్శనలపై పోలీసులు కాల్పులు జరిపారని, ఆ సంఘర్షణలో ఒకరు మరణించారని మధ్య ప్రాచ్య వార్తా సంస్థ తెల్లడించింది.

యూనియన్ నిస్సు ఉద్యోగులను తొలగించి నందుకు, సిరియాపై ఆధిపత్యాన్ని సంపాదించడానికి బాతిస్టు పార్టీవారు చేస్తున్న యత్నాలకు నిరసనగా విద్యార్థులు ఈ ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు.

డమాస్కస్‌లోని ఆర్ అమయిన్ స్క్వేర్‌లో కూడా విద్యార్థులు ప్రదర్శనలు జరిపారని మధ్య ప్రాచ్య వార్తా సంస్థ తెలియజేసింది.

డమాస్కస్‌లో ప్రదర్శనల కారణంగా మొన్న మూసివేసిన జోర్డాన్, లెబనాన్ దేశాలలో తనకుగల సరిహద్దులను సిరియా నిన్న తిరిగి తెరచింది.

మలేసియా సమాఖ్యకు బ్రిటన్ ఆయుధ సహాయం

లండన్‌లో జరిగే చర్చలలో మలయా కోరగలదట

లండన్, మే 13—మలేసియా సమాఖ్య అభివృద్ధికి, రక్షణ పాటవం పెంపొందడానికి బ్రిటన్ చేసే సహాయం మొత్తాన్ని నేడిక్కడ మలయా, బ్రిటన్‌ల మధ్య జరిగే చర్చలలో పరిశీలించగలదని భావిస్తున్నారు.

మలయా రక్షణ మంత్రి టున్ అబ్దుల్ రజాక్, ఆర్థిక మంత్రి టాన్ స్యూసిన్, బ్రిటిష్ కామన్వెల్త్ వ్యవహారాల మంత్రి శ్రీ డంకన్ శాండ్స్ ఈ చర్చలలో పాల్గొంటారు. మూడు రోజులపాటు జరిగే ఈ సమావేశానికి శ్రీ శాండ్స్ అధ్యక్షత వహిస్తారు.

మలేసియా సమాఖ్యకు రెండు కోట్ల డాలర్లు మేరకు ఆయుధ సహాయాన్ని బ్రిటన్ మలయా ప్రభుత్వాన్ను కోరగలదని పత్రికా వార్తలు సూచిస్తున్నవి.

మలయా ఇప్పుడున్న విధిమిత్ర సైనిక బలాలకు అదనంగా మరి కొన్ని బలాలను సమకూర్చవలసిన కర్తవ్యాన్ని సంకల్పించినదని వండే టెలిగ్రాఫ్ వ్రాసింది.

దక్షిణాఫ్రికాపై ఆంక్షలు విధించడానికి బ్రిటన్, అమెరికాల వ్యతిరేకత

న్యూయార్క్, మే 13—

దక్షిణాఫ్రికాపై ఆంక్షలు విధించడానికి సమితి చేస్తున్న కృషిని బ్రిటన్, అమెరికాలు ఇప్పటికీ ప్రతిఘటిస్తున్నవని సమితిలో ఆ దేశాల ప్రతినిధులు నిన్న ఇక్కడ చెప్పారు.

సర్ పాట్రిక్ డీన్ (బ్రిటన్), అల్లాయి స్టీవెన్‌సన్ (అమెరికా) లు ఒక టెలివిజన్ కార్యక్రమంలో ప్రసంగిస్తూ దక్షిణాఫ్రికాకు వత్తిచెప్పడం ద్వారా ఆ ప్రభుత్వం ప్రస్తుతం అనుసరిస్తున్న వర్ణ వివక్ష విధానాలను మార్చడానికి ఇంకా అవకాశాలు కలవని అన్నారు.

దక్షిణాఫ్రికాపై ఆంక్షలు విధించడం సందిగ్ధ జనకమే అయినప్పటికీ గత డిసెంబరులో చేసిన విధానాలకు పూర్తిగా అమలు జరిపాలని రక్షణ వివక్ష వారంలో జాతి వివక్షతపై సమితి ప్రత్యేక సంఘం సూచించింది.

ఆఫ్రికా జాతి వివక్ష విధానాలను తమ ప్రభుత్వం గర్హిస్తున్నదని అయితే దక్షిణాఫ్రికాపై ఆంక్షలు వంటి తీవ్ర కర్యలను అమలు జరపడానికి ఇది తగిన సమయం కాదని భావిస్తున్నదని పాట్రిక్ డీన్ చెప్పారు.

ఈ కార్య నిర్వహణకు విధానాలను అమలు జరపుకున్న వారికంటె, వారికి గురి అవుతున్న వారికే హానికరం కాగలదని బ్రిటన్ భయపడుతున్నదని సర్ పాట్రిక్ డీన్ వివరించారు.

దివ్యవాక్యం

బోధన్‌లో తపాలా సౌకర్యాలు

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణ జనాభా 32 వేలు. ఇందులో ఫ్యాక్టరీ ప్రాంతమైన శక్కర్‌నగర్‌లో 12 వేలు. బోధన్‌లో 20 వేలు జనాభా గలదు. శక్కర్‌నగర్‌లో ఒకటి, బోధన్‌లో ఒకటి పబ్లిక్ పోస్టాఫీసులు గలవు పారిశ్రామిక ప్రాంతం గనక పదవ పోస్టాఫీసులలో పర్కు ఎక్కువైనందున ప్రజలకు పోస్టల్ సౌకర్యం అందటంలేదు. ఈ రెండు పోస్టాఫీసులలో పోస్టు మాస్టర్లు యితర సిబ్బంది కొరత ఏర్పడివుంది.

ప్రస్తుతం వున్న పోస్టల్ సిబ్బందికి ఇతరములైన బిల్లులు పోను సాలుకు లక్షకు పైగా ఆదాయం పోస్టల్ డిపార్టుమెంటు వారు పొందుతున్నారు. బోధన్‌లో వున్న పోస్టాఫీసు బిల్డింగ్ యిరుకైనదికి యిబ్బందిగా వుంది. కాబట్టి, బోధన్‌లోని పోస్టాఫీసు బిల్డింగును పెంచాలి.

పోస్టుమాస్టర్లను, సిబ్బందిని అదనంగా నియమించి, బోధన్‌లోని రాకాశిపేట వార్డులో బ్రాంచి పోస్టాఫీసును నిర్మించుటకు ఆదాయం జనాభా విస్తృతి ప్రకారం వీలుంటుంది గదా! లక్షలాది రూపాయలు బోధన్ పట్టణం ద్వారా ఆదాయం పొందుతున్న పోస్టల్ డిపార్టుమెంటు వారు పై కోరికలను పరిష్కరించగలరని ఆశిస్తాము.

వేమూరి బాలయ్య,
ప్రెసిడెంటు, మునిసిపల్ వర్కర్స్ యూనియన్, బోధన్.

• • •

జగ్గయ్యపేట - విజయవాడ బస్సుల దుస్థితి

జగ్గయ్యపేటలో బస్సు డిపో పెట్టినది మొదలు ప్రయాణీకుల ఇబ్బంది యెక్కువ అయింది. బస్సులు చాలక నానా ఇబ్బంది పడవలసి వస్తున్నది. అసలే చాలీచాలని బస్సులతో ప్రతి రోజూ యిబ్బంది పడుతూ వుంటే వాటిలోనే రోజూ 4, 5 బస్సులు చెడిపోతూ వుంటవి.

7-5-63 వుదయం 7½ గంటలకు బస్సు స్టాండుకు వెళ్ళగా 8.30 గం. వరకు బస్సులు లేవు. డిపో వారిని అందుకు కారణం అడిగితే, నిర్లక్ష్యంగా, బాధ్యతా రహితంగా సమాధానం చెప్పారు. విజయవాడ డిపోవారిని అడుగుచుంటే వస్తే బస్సుల సంగతి మీ జగ్గయ్యపేట బస్సులకు మా డిపోకు సంబంధంలేదని అంటున్నారు. ఈ విషయంలో కంట్రోలింగ్ అధికారి చూచే వారు లేరు.

ప్రభుత్వంవారు జగ్గయ్యపేట - విజయవాడ లైనుకు సరిఅయిన బస్సులు వేసి ఏకాలంలో నడిపించే ఏర్పాట్లుచేసి ప్రయాణీకుల యిబ్బందులను తీర్చగలరని ఆశిస్తున్నాను.

చారుగుండ్ల లక్ష్మీకాంతరావు,
జగ్గయ్యపేట.

• • •

పి.యు.సి. బోటనీ ప్రశ్నాపత్రం

ఇంటర్ మీడియట్ స్థానే పి. యు. సి. ప్రవేశపెట్టి ఇప్పటికి అరు సంవత్సరాలయినవి. అప్పటి నుంచి ఇప్పటి వరకు గ్రూపులలో అనేక మార్పులు జరిగాయి. అనేక మంది విద్యార్థులు పి. యు. సి. లో తత్తీర్థులు కాలేకపోతున్నారు.

1963 మార్చి "బోటనీ" పరీక్ష పేపరు చాలా కఠినంగా వున్నది. ఇంతవరకు జరిగిన "బోటనీ" పరీక్షలలో ఏ పేపరూ కూడా ఇంత కఠినంగా లేదు. ఇందు మూలంగా మొదటి సంవత్సరంతోనే విద్యార్థులు కాలేజీ విద్యకు స్వస్తి చెప్పుతున్నారు.

ఈ సంవత్సరం ప్రతి "బోటనీ" విద్యార్థికి తప్పక మోడరేషన్ చేయవలెను. ఈ విషయమందు ఆంధ్ర యూనివర్శిటీ వారు తగిన శ్రద్ధ తీసుకొనవలెనని కోరుతున్నాము.

టి. సత్యనారాయణ,
రాజమండ్రి.

• • •

నదీజలాల సమస్య

ఇటీవల లోక సభలో నీటి పారుదల, విద్యుచ్ఛక్తి స్టేట్ మంత్రి శ్రీ అలగేసన్ గుల్జారీ నందాపై మహారాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి తమకు అందినది, ప్రభుత్వ పరిశీలనలో వున్నదని చెప్పిన సమాధానం ఆందోళన కరంగా వున్నది. తాతావారి తరలనుబట్టి మైసూరు ప్రభుత్వం తరపున చీఫ్ ఇంజనీరు నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం ప్రభుత్వ నిర్ణయాన్ని పునరాలోచిస్తే జేయడానికై వెళ్ళుతున్నట్టు తెలుస్తున్నది.

మద్రాసులో మన ముఖ్యమంత్రి నదీ జలాల సమస్యపై ప్రభుత్వ నిర్ణయం తిరగదోడే సమస్యే లేదన్నారు. మహారాష్ట్ర, మైసూరు ప్రభుత్వాలు ఒత్తిడి మూలంగా కేంద్రం తన నిర్ణయాన్ని మారిస్తే మనం ఆశ్చర్య పడవలసిన అవసరంలేదు. అప్పుడు మన రాష్ట్రావసరాలకు మరింత నష్టం కలుగివచ్చు.

కావున ఈ పరిస్థితులలో రాష్ట్ర నాయకులు, ప్రజలు మనకు ఎలాంటి అన్యాయం జరగకుండా వుండడానికి తగు విధంగా కృషి చేస్తారని ఆశిస్తున్నాము.

కాకుటూరి సుబ్రహ్మణ్యం,
కావలి.

• • •

"సరసమైన ధరల కేవస్తువులను విక్రయించాలి"

ప్రజలకు వలయు నిత్యజీవితావసర వస్తువులను వర్తకులు క్రమమైన ధరలకు విక్రయించి దేశానికి మార్గదర్శకులు కావాలి. ముఖ్యంగా పంచదారను కంట్రోల్ ధరలకు విక్రయించాలి. పార్శ్యంకాని వ్యాపారులు ఆ వ్యాపారం బోటికి తాత్కాలికంగా పోటుండుట మైనా ఒక రకంగా మేలు! అంతేకాని, లైసెన్సు పొందుటకే ఎంతో వ్యయపడి, వంగిదారకు అదనపు ధరలు చెల్లించి, తిరిగి అదనపు ధరలకే అమ్మయత్నించడం లేదోని నిందలకు గురియగుట కాగలదు.

నేటి అత్యయిక పరిస్థితిలో ప్రతి ఒక్కరూ నీతి నియాయితీలకు కట్టుబడి వ్యవహరించాలి. అంతేకాని, "మేము హెచ్చు ధరలకు సరుకు కొన్నాం—మేము మా కనీస లాభాలు కలుపుకొని తిరిగి హెచ్చు ధరలకే అమ్ముతున్నా"మంటే సరియైన పని కానేరదు. వర్తక లోకంలో కొద్దిమంది ఏవైనా పొరపాట్లు చేస్తే పరితాపం జాతి మొత్తం అనుభవించ వలసి వుంటుందనే సత్య సత్యాన్ని ప్రతి ఒక్కరు గ్రహించ గోరెదను.

కె. రోశయ్య,
సంయుక్త కార్యదర్శి,
రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్.

• • •

శ్రీ గోరాకు సన్మానం

పార్టీ రహిత ప్రజాస్వామ్యమే ప్రజలకు శ్రేయస్సు అని చెబుతూ "మానవసేవయే మాధవసేవ" అని తలచే ప్రముఖ సర్వోదయ నాయకులు, సమాజ సంస్కర్త అయిన శ్రీ గోరా గారికి షష్టిపూర్తి ఉత్సవం పందర్భంలో సన్మానం చేసి తులపెట్టడం ఎంతయినా ముదావహం.

ఈ సందర్భంలో కొందరు ప్రముఖులతో ఏర్పడిన సన్మాన సంఘానికి నా కార్యవాదాన్ని తెలియజేస్తూ, శ్రీ గోరాగారి సన్మాన కార్యక్రమానికి కలిగించిన విధానాలు నిస్తో కొద్ది పలనిందిగా ఆంధ్ర ప్రజ వర్ణిస్తున్నాను.

దోనేపూడి ప్రభాకరరావు,
రేపల్లె, గుంటూరుజిల్లా.

• • •

లావోస్ తటస్థవర్గం సేనలకు అమెరికా సైనిక సహాయం

వాషింగ్టన్, మే 13—

లావోస్ అభ్యర్థనను పురస్కరించుకొని తటస్థవర్గం సేనలకు అమెరికా సైనిక సహాయం అందజేసిందని విదేశాంగ శాఖ నిన్న వెల్లడించింది.

జనరల్ కాంగ్రీ సేనలకు అమెరికా సైనిక సహాయం అందినట్లు మొన్న వియన్టియాన్ నుంచి ఇక్కడకు చేరిన వార్తలపై వ్యాఖ్యానిస్తూ విదేశాంగ శాఖ ప్రతినిధి పైవిధంగా చెప్పారు.

లావోస్ రాజధాని ప్రభుత్వం అభ్యర్థనను పురస్కరించుకొని విదేశాలకు, మరొక్కసారి పరికరాలు ఆందజేశామని ఆయన అన్నారు.

లావోస్ సేనలు తమ రక్షణ సామర్థ్యాన్ని ఈ సారి కొనడానికి తాము ఈ సహాయం చేశామని, ఇది జెనీవా ఒప్పందాలలో ఆశించిన స్థాయిలో జరిగిందని ఆ ప్రతినిధి వివరించారు.

చక్కెర కొరత

[1 వ పేజీ తరువాయి]

పంచదారను ఒక్క విధాన పంచదార ఫ్యాక్టరీ సరఫరా చేస్తున్నది. మిగిలిన పంచదారను, ఇతర ఫ్యాక్టరీలు సరఫరా చేస్తున్నవి.

ప్రతి నెల కోటా కింద విడుదల చేసిన పంచదార బిల్లులను ఒక ప్రాంతంనుంచి మరొక ప్రాంతానికి తరలించడంలో నడిచిస్తున్న జాప్యం మూలంగా మార్కెట్టులో పంచదార కొరత ఏర్పడుతున్నది.

పంచదార కోటాను మంజూరు చేసిన పద్ధతిని ప్రభుత్వం వమీక్షిస్తున్నది.

కొత్తగా ఏర్పడిన సహకార సంఘాలకు యిచ్చిన పంచదార కోటాలను, ఆ సంఘాలు తీసుకోలేదు. ఇందుమూలంగా కొన్ని ప్రాంతాలలో పంచదార బిల్లులు తిగ్గినవి. ఈ పరిస్థితి కొందరు వర్తకులు పంచదార ధరను పెంచడానికి వినియోగించుకొన్నారు.

వనితావని

ప్రతి మంగళవారం ప్రచురణ

మహిళలు చేయదగు ఉద్యోగాలు

శ్రీమతి ఏ. అన్నపూర్ణాదేవి

ఉద్యోగం పురుష లక్షణమే కాదు మహిళా లక్షణం కూడాను. అయితే కేవలం ఉద్యోగ లక్ష్యంతోనే మహిళ చదువు సంధ్యలు కొనసాగివలెనా అంటే కాదనే చెప్పాలి. ఉద్యోగం చేయడం వేరు, చదువు లక్ష్యం వేరు కావాలి. చదువు కొన్న ప్రతివారు ఉద్యోగాలు చేయడంలేదు. ఆ మాటకువస్తే పెద్ద పెద్ద చదువులు చదివినవారే ఉద్యోగాలు చేస్తున్నారా? లేదు. ఎవరి చదువుకు తగిన ఉద్యోగాలు వారికే వున్నాయి. ఏ చదువులూ చదవని వారికి కూడా ఉద్యోగాలు లేకపోలేదు.

అసలు మహిళ ఉద్యోగం చేయడం ఎంత వరకు అవసరం అనేది కూడా ఆలోచించవలసిన విషయమే. సాధారణంగా మహిళ ఉద్యోగం చేయడం అర్థికంగా కుటుంబానికి కొంత వెసులు బాటు కల్పించుకోవడానికే. "హాబీ"గా ఉద్యోగాలు చేసేవారు లేకపోలేదు. కాని మహిళ గృహిణిగా, ఉద్యోగినిగా వుంటూ విశ్రాంతి లేని జీవితం ఎంత కాలం గడప గలుగుతుంది. మన ప్రస్తుత ఆర్థవ్యవస్థ అర్థిక వ్యవస్థలో ఈ ప్రశ్నను మూలకు నెట్టవలసిందే. కాని ఏ ఉద్యోగం చేయాలి అని మాత్రం యోచించక తప్పదు.

సోమరి తనాన్ని పోగొట్టుకోవడానికి, తన విద్య, విజ్ఞానాలను సార్థక మొనర్చుకోవడానికి, పది మందితో పరిచయాలు, ప్రపంచ పోకడ తెలుసుకోవడానికి ముఖ్యంగా తన ఈతుంబి పోషణంకొరకో లేక ఆదనపు ఆదాయాన్ని కలిగించడం కొరకో మహిళలు ఉద్యోగాలు చేయడంలో తప్పులేదు కాని, ఎవరికి తగిన ఉద్యోగాలమ వారు చేయక పోవడంతో కొన్ని చిక్కు లుత్పన్నం కాకపోవడంలేదు.

అంతేకాదు. సహజంగానే కొన్ని ఉద్యోగాలు పురుషులకు, మరికొన్ని మహిళలకు ప్రత్యేకించబడి వున్నాయి. ఇది అత్యుక్తి కల భావిజీవితాన్ని చిన్నబాటనే ప్రబోధాత్మకం, క్రమశిక్షణాపూరితం చేయవచ్చు. ముఖ్యం.

శ్రీమతి టి. లక్ష్మీసుహాసిని

కుంటాకుంటకేకపోవడంప్రారంభ మవుతుంది. ఇదే నెమ్మది నెమ్మదిగా "ఫలానా అమ్మాయి, ఎవరో అబ్బాయితో తిరుగుతూం"దని లోకంలో గుసగుసలు బయలుదేరతాయి.

స్త్రీలలో యుక్త వయస్సు రాగానే ఎన్నో మార్పులు వస్తాయి. కొన్ని బహిర్గత మయేవి వుంటాయి. యుక్తాయుక్త పరిజ్ఞానం తెలియని ఆ సమయంలో లోకం పోకడ తెలియక, ఆనంద డోలికలలో విహరిస్తున్న వారి కోరికలు ఎటువైపైనా వయ వింతవచ్చు. వారి మానసిక భావాలు చంచలంగా వుంటాయి. అందువల్ల విజ్ఞానవంతులై కూడా సమాజాన్ని, ప్రేమను పరిగా అర్థం చేసుకోలేకపోతున్నారు.

అత చిగురించకముందే శృంచివేస్తే వచ్చి పోతుంది. కాని, ఆ అత చిగిర్చి, పెరిగి పెద్దదై చెట్టుకు అల్లుకపోతే దానిని విడదీయడం ఎంత కష్టం: అదేవిధంగా ఈ ప్రేమలు, ప్రేమించడానికి ముందే శ్రద్ధ చూపితే చాలా బావుంటుంది.

పెళ్ళి చేసుకుని పడకలాల పాటు ఆనందించాలని కోరుకుంటారు అందరూ. అది మంచిది కాదని ఎవరూ చెప్పరు. కాని పది మందిలో వుంటూ-బాధ్యతలు, సంఘం-పరువు, ప్రతిష్ఠ - సంప్రదాయం మొదలయినవి వెదకుండా చూచే బాధ్యత పెద్దల కుటుంది. ఏకాకిగా నాకెందుకీ సంఘం అంటే బ్రతుకే దుర్భరం. ప్రేమ పెళ్ళిళ్ళే విరివిగా జరగుతుంటే, ఆడపిల్లల్ని కన్న తల్లిదండ్రులు, అమ్మలు అమ్మకోవడం ఎందుకు. కట్నాలు పొయ్యడం ఎందుకు? అందుకూ ఎవరికి వారిని చూచుకుంటే ఇక ఏం బాధ వాళ్ళకి: కాని అది తప్పు.

పడుపు, ప్రతిష్ఠలు బజారులో దొరికేవి గాదు కొనుక్కుంటే రావడానికి. ఉన్న పరువు దక్కించుకోవడం చాలా కొత్తది అక్కర్లేదు. ఒక్కక్షణంలో గౌరవాన్ని పోగొట్టుకోవచ్చు కాని ఎంతకాలం పోయినా ఆ మచ్చమాత్రం పోదు. ఎంతమంది ఇప్పుడు లోకంలో పెళ్ళిళ్ళు కాకుండా తల్లులు కావడంలేదు: ఎంత మంది ప్రేమలంటూ లేచి పోవడం లేదు: ఇదేనా ప్రేమ: ఇది ఏ రకం ప్రేమ: చివరికి వీరి బ్రతుకులు యెలా వుంటాయి! వేలెత్తి చూపే సంఘం - కాకులవలె పొడిచే ప్రజలు, నిరాదరణ చూపే తల్లి దండ్రులు, వంతమవుతున్నాయోకూడా చూడాలి. సంఘం, కట్టుబాట్లు మొదలయిన ఎన్నో జటిల సమస్యలతో ఎదిరించి పోరాడాలి. ముఖ్యంగా అర్థిక, స్థితిగతులు యోచించాలి. ఇలా పూర్వాపరాలు జాగ్రత్తగా చూడాలి. వర్ణాంతర వివాహాలు ప్రోత్సహించాలని ఉపదంపుడు ఉపన్యాసాలు చెప్పేవారు వారి సంతానాలకుమాత్రం వాళ్ళకు దుటిలో వాళ్ళకే ఇచ్చి సంబంధాలు చేస్తున్నారు కొందరు. ఇది శోచనీయం. ఆవరణలో అక్కరకురాని ధర్మపన్నాలు, శుష్కోపన్యాసాలు ఎందుకు? మనోవాక్కర్మలా సంస్కరణవాదాన్ని అమలుపరచేవారెందరు?

పూర్వకాలంనుంచి మహిళలను భారత దేశంలో వీరవనితలు, పతివ్రతలు అని చెప్పుకుంటారు. ఈనాటి విజ్ఞానంలేదు ఆనాటి వారికి, విజ్ఞానవంతురాలైన ఈనాటి యువతి ఆ పేరు సార్థకం చేయబూనాలి. ఆ నాడే భరతరాలనుంచి వస్తున్న ప్రతిభ భారత మాతకు దక్కుతుంది.

శ్రీమతి ముళ్ళపల్లి రామలక్ష్మి

ఎక్కడో బోర్లాపడి అన్నీ పగలగొట్టుకొంటే కష్టపడి దాచిన డబ్బులన్నీ వృధాయేకదా? అలాగే కొత్త డబ్బును మానిపోయినదని నమ్మబోతే పుతికి ఆరేస్తే ఏ గాలికో ఎగిరి పోతుంది. అందువల్ల డబ్బును సద్వినియోగం చేయడం చిన్నప్పుడే నేర్చుకోవాలి.

కొంతమంది స్త్రీలు పెద్దవారమ్యేకకూడా ఎంతో జాగ్రత్తగా సంసారం నిర్వహించుకొంటూ భర్తకు తెలియకుండా ఎంతో సొమ్ము కూడబెడతారు. ఇలా కూడబెట్టడానికి ఎంతో తెలివి వుపయోగిస్తారు.

అప్పుడప్పుడు ఇల్లు దాచిన డబ్బుతో, చీరల దగ్గరనుంచి గృహావసరాలైన పాత్ర సామానుల వరకూ కొని దాచినప్పుడు సద్వినియోగమే చేస్తారు స్త్రీలు. అలా చేస్తే ఏబాధావుండదు. కాని ఎంతో కూడికచేసి, ఆహార విషయాలలో కూడా పొదుపుచేసిన ఈ సొమ్మును. కొంతమంది మోసాల్లో పడిపోయి ఎలా దుర్వినియోగం చేస్తారో వూహించలేం:

ఈ నాడు అతిగ మహిళలను ఆకర్షించే వస్తువులలో "స్టెయిన్‌లెస్‌స్టీల్" పాత్రలది ప్రనముఖస్థానం. బంగారం మీద ఎంతో మోజు చూపిస్తారని పేరువడ్డ మన నారీమణులు; మొన్న మొన్నటిదాకా ధరలు అందుబాటులోలేక, ప్రస్తుతం మార్కెట్టు లో దొరకక, బంగారం మీద మోజుతగ్గించుకొని స్టెయిన్‌లెస్‌స్టీల్ సామానుల మీద వ్యామోహం పెంచుకొంటున్నారు. ఇది రామరాసు లాటరీగా, వ్యసనంగా మారుతున్నది. ఎక్కడి పాతచీరలూ బాలడం లేదు:

ఇటువంటి కొన్ని అనవసరపు ఖర్చులకు మూఢ నమ్మకాలకు, అత్యాశలకు పోయి కష్టపడి పొదుపు చేసిన డబ్బు దుర్వినియోగం చేయకుండా మనం దాచే ప్రతి పైసను సక్రమంగా వినియోగించి, దానివల్ల వచ్చే ఫలితం కొంతమైనా సమ్మైనదనే సంతృప్తితో సంసారం స్వర్గధామం చేసుకొని సుఖ జీవనాన్ని గడిపేందుకు వీలుగా కొన్ని మార్గాలు ఏర్పరచుకోవడం మంచిది.

ఇలా పొదుపును సద్వినియోగం చేసేందుకు ఈ రోజులలో ప్రభుత్వం మనకు అనేక అవకాశాలు కలుగజేసింది. వాటిలో "బహుమతి బాండ్లు", నేషనల్ "సేవింగ్సు సర్టిఫికెట్లు" మొదలైనవి ము ఖ్య మైనవి. వీటికి వినియోగించిన ప్రదవ్యం ఎప్పుడూ వృధా పోదు. మన అదృష్టం బావుంటే లాటరీ వద్దతి నమ్మే వారికి ప్రైజు బాండ్లవల్ల ఎన్నో బహుమతులు రావచ్చు. ఒక వేళ రాక పోయినా, మనపెట్టుబడి సొమ్ము మామూలు లాటరీలో వలె ఎక్కడికీ పోదు. మన డబ్బు మనకు వచ్చేస్తుంది. నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లయితే మన పెట్టుబడి సొమ్ము వడ్డీవల్ల మరింత పెరుగుతుందికూడా: ఇంకా శేలికయిన వద్దతి మా మూలు సేవింగ్స్ బ్యాంకి ఎకౌంట్. ఇందులో డబ్బు కాస్త కాస్తగానైనా, ఎప్పటికప్పుడు ఎక్కౌంటులో చేర్చుకోవచ్చు. పైగా మనకు అవసరం కలిగినప్పుడు కావలసిన మొత్తం అప్పటి కప్పుడు తెచ్చుకోవచ్చు.

ఈ విధంగా మనం ఎంతో పొదుపు చేసి దాచిన డబ్బు నష్టపోని విధంగా ప్రభుత్వానికి అవసరాలకు అప్పు ఇచ్చి ఉపకారశక్తి దేశరక్షణావసరాలకు సహాయపడిన సంతృప్తి కూడా పొందగలం. అవసరానికి మించి ఇచ్చిన డబ్బులూ, పాత్రలు కొనకుండా, మూఢ నిత్యా జీవితం పునరావృత్తి నడుపుకుంటే, పొదుపుతో కూడిన ఉద్యోగాలవైపే తమ దృష్టి కేంద్రీకరించడం అవసరం.

మనలోని సౌశీల్యత, ప్రేమానురాగాలను ఆదరణ ఆప్యాయతలను పంచి ఇస్తూ మానవతను ఉద్దీపనచేయడానికే మహిళ ఉద్యోగం పరిమితమయి వుండాలి కాని శాసిస్తూ ఆధికారాన్ని, అహంకారాన్ని వెలబుచ్చేదిగా వుండకూడదు. మాతృమూర్తికి అవృతాన్ని వర్షించడమే తెలుసుకాని నిప్పులు చెరిగిపోయడం తెలీదుకదా!

మానవసేవ తద్వారా దేశసేవ చేస్తూ మహిళోద్యమాన్ని ముందుకు గొనిపోతే కొన్ని ఉద్యోగాలు ప్రత్యేకించి మహిళలకు లేకపోలేదు.

మనలో పెద్ద చదువులు చదివినవారు డాక్టర్లుకావచ్చు, వృత్యువాతనుంచి మానవుల రక్షించవచ్చు. కాలేజీ లెక్చరర్లు కావచ్చు. విజ్ఞానాన్ని బోధించి ఒక దశలో యువతీ యువకులను తీర్చి దిద్దవచ్చు. కొద్దిపాటి చదువులే చదివిన వారయితే ఉపాధ్యాయినులు కావచ్చు. బాల బాలికల భావిజీవితాన్ని చిన్ననాటనే ప్రబోధాత్మకం, క్రమశిక్షణాపూరితం చేయవచ్చు. ముఖ్యం.



మూలలకు డిజైన్
బట్టు భాస్కరమ్మ, ఆంధ్రపేట.



కర్టెన్లకు డిజైన్
కడలి సూర్యారావు, విజయవాడ.

ప్రేమ వివాహాలు

ఈ మధ్య ఎక్కడ చూచినా ప్రేమించుకోవడం అనేది ఎక్కువగా వింటున్నాం. "మేము ప్రేమించుకున్నాం-పెళ్ళి చేసుకుంటాం"-అనేవారు చాలామంది కన్పిస్తున్నారు. అసలు ఈ ప్రేమించుకోవడం అనేది ఎక్కడ ప్రారంభమయిందో అని ఆలోచిస్తే 'కో ఎడ్యుకేషన్' ఉన్న కాలేజీలు వీటికి నాంది అనుకోవచ్చును కాలేజి వరిజయాలే యువతీ యువకులను (విద్యార్థినీ విద్యార్థులను) పన్ని హితం చేయడం. తద్వారా ఒకరి నొకరు చూచుకోతగు వయస్సులో ఎక్కడ చూచినా ప్రేమించుకోవడం అనేది ఎక్కువగా వింటున్నాం. "మేము ప్రేమించుకున్నాం-పెళ్ళి చేసుకుంటాం"-అనేవారు చాలామంది కన్పిస్తున్నారు. అసలు ఈ ప్రేమించుకోవడం అనేది ఎక్కడ ప్రారంభమయిందో అని ఆలోచిస్తే 'కో ఎడ్యుకేషన్' ఉన్న కాలేజీలు వీటికి నాంది అనుకోవచ్చును కాలేజి వరిజయాలే యువతీ యువకులను (విద్యార్థినీ విద్యార్థులను) పన్ని హితం చేయడం. తద్వారా ఒకరి నొకరు చూచుకోతగు వయస్సులో తమ నమ్ముతున్న ప్రియుడే వంచించిన స్త్రీకి మిగిలిందల్లా ఆత్మహత్య!

ప్రేమించేముందు దీర్ఘంగా ఆలోచించాలి. ఆ ఆలోచన హృదయ పూర్వకమైనదవితే, అంతరాత్మ బలపడితే, ఆ భావోద్రేకం. జీవితంలో నవనవోన్మేషమైన కాంతుల్ని ప్రసరిస్తుంది. సంస్కార హృదయంతో ఆలోచించాలి. ప్రేమించడంలో యెంతవరకు సాఫల్యం పొందగలం. ఇది వాస్తవ ప్రేమా లేక కేవలం నీటి బుడగవంటిదా అని చూడాలి. ఆ వతలి వ్యక్తిని పూర్తిగా అర్థం చేసుకోవాలి. బ్రతుకుబాటలో ఎట్టి క్లిష్ట పరిస్థితులు ఏర్పడినా, విశ్వాసాలు సడలిపోవన్న నమ్మకం ఇద్దరిలోను కలగాలి. అట్లాగాక ఆవేశపడితే, జీవితం అంతా అంధకారంలా తయారవుతుంది.

వర్ణాంతర వివాహాలు జరగవలసిందే. దేశం అంతా ఏకజాతి కావలసిందే. కాని, ఈ వర్ణాంతర వివాహాలు ఆవరణలో ఎంత వరకు ప్రాధాన్యంలో ఉన్నాయో, విజయతను నమ్ముతున్న ప్రియుడే వంచించిన స్త్రీకి మిగిలిందల్లా ఆత్మహత్య!

ప్రేమించేముందు దీర్ఘంగా ఆలోచించాలి. ఆ ఆలోచన హృదయ పూర్వకమైనదవితే, అంతరాత్మ బలపడితే, ఆ భావోద్రేకం. జీవితంలో నవనవోన్మేషమైన కాంతుల్ని ప్రసరిస్తుంది. సంస్కార హృదయంతో ఆలోచించాలి. ప్రేమించడంలో యెంతవరకు సాఫల్యం పొందగలం. ఇది వాస్తవ ప్రేమా లేక కేవలం నీటి బుడగవంటిదా అని చూడాలి. ఆ వతలి వ్యక్తిని పూర్తిగా అర్థం చేసుకోవాలి. బ్రతుకుబాటలో ఎట్టి క్లిష్ట పరిస్థితులు ఏర్పడినా, విశ్వాసాలు సడలిపోవన్న నమ్మకం ఇద్దరిలోను కలగాలి. అట్లాగాక ఆవేశపడితే, జీవితం అంతా అంధకారంలా తయారవుతుంది.

వర్ణాంతర వివాహాలు జరగవలసిందే. దేశం అంతా ఏకజాతి కావలసిందే. కాని, ఈ వర్ణాంతర వివాహాలు ఆవరణలో ఎంత వరకు ప్రాధాన్యంలో ఉన్నాయో, విజయ

మూలలకు డిజైన్
బట్టు భాస్కరమ్మ, ఆంధ్రపేట.

అనాథ స్త్రీ జనోద్ధరణకు అవిరళ కృషి సాగించిన శ్రీమతి త్రిపురనేని సాధువమ్మ షష్టిపూర్తి ఇటీవల సత్తెనపల్లిలో జరిగినప్పటి ఫొటో. సభాధ్యక్షులు శ్రీ ఆవుల సాంబశివరావు, సాధువమ్మ సన్మాన సంచికను ఆవిష్కరించిన శ్రీ ముళ్ళపూడి తిమ్మరాజు గార్లనుకూడా దీనిలో చూడవచ్చు

గృహవైద్యం:

ఋతు చర్య-1

డాక్టర్ ఏడిద వెంకట కొండలరావు ఎ. వి. ఎ. సి.

మానవుని ఆయువుకు, ఆరోగ్యానికి అవసరమైన, ప్రధానమైన చర్యలను క్రితం వారాలలో తెలిసికొన్నాం కదా!

అట్టి ప్రధానమైన చర్యలు ఋతువు నమసరించి చేయవలసి ఉంటుంది ఆ ఋతువు లేమిటో, ఆ ఋతుచర్య లేమిటో పరుసగా తెలిసికొందాము.

ఋతువు నమసరించి వుండేవారు ఏనాటికి రోగగ్రస్తులు కారని, పెద్దలు చేసిన గృహవాక్యము. అందువల్ల ఋతుచర్యను ప్రతివారు అవలంబించవలసివుంది. అలా అవలంబిస్తే ప్రతివారు సంపూర్ణ ఆరోగ్యమును, ఆయుష్షును పొందుతారు.

ఋతుచక్రం, ప్రపంచం ఆదినుంచి క్రమం తప్పక తిరుగుతూనేవుంది. ఆ ఋతుచక్రాన్ని అనుసరించి మానవులు తమ తమ నడవడులను ఏర్పరచుకున్నారు. తద్వారా ఆరోగ్యం పొందుతున్నారు.

కాని రామరామ, కలి యుగ ప్రభావమో లేక ప్రస్తుత నాగరికత ప్రభావమో కాని, స్వస్వవృత్తమును విసర్జించివేస్తే, ఋతుచర్యను కూడ విడనాడటానికి పూనుకున్నారు ప్రస్తుత నవనాగరికులు. దానితో రోగములు ఎక్కువయ్యాయి. ఈ క్రింద వివరింపబడే ఋతుచర్య నవలంబించి, పరిపూర్ణారోగ్యమును పొందవచ్చు.

వెనకటికి ఒకనిని "మీ గోత్రమేమిటి?" అని ప్రశ్నిస్తే "మా తాతయ్యను కనుక్కొస్తానని" పరుగెత్తాడట. అంటె వారి తండ్రి గారికి కూడ తెలియదన్నమాట! ఇంక "ఋతువులెన్నైనా అబ్బాయి" అంటే, "పావలా పెట్టి ఎక్కాల పుస్తకం కొని తెస్తా వంటారు. ఇలా వున్నాయి ప్రస్తుతపు రోజులు. ఇది విమర్శన కాదు. పూర్వులు చెప్పిన మంచి ముక్కలను లోకానికి తెలియచెప్పడమే, ఈ వ్యాసం ఆశయం.

ఇక ప్రస్తుత విషయం, "ఋతుచర్య". మాఖాది మాసములలో క్రమంగా రెండేసి మాసముల చొప్పున ఋతువులు వెలుస్తున్నవి. అవి యథాక్రమముగ, శిశిర ఋతువు వసంత ఋతువు, గ్రీష్మ ఋతువు, వర్షఋతువు, శరత్ ఋతువు, హేమంత ఋతువు అని వాటికి పేర్లు.

అలాంటి ఋతువులలో మొదటి శిశిర, వసంత, గ్రీష్మ ఋతువులు కలసి ఉత్తరాయణ మంటారు. మిలిగిన వర్ష, శరత్, హేమంత ఋతువులు కలసి దక్షిణాయణ మంటారు. అంటే ఉత్తరాయణములో సూర్యుడు ఉత్తర మార్గమునందు సంచరిస్తాడని, దక్షిణములో సూర్యుడు, దక్షిణ మార్గమున సంచరిస్తాడని అర్థం.

ఉత్తరాయణ మందు సూర్యుని మార్గ స్వభావము వల్ల సధికమైన తీక్ష్ణము, ఉష్ణము, రూక్షమును గల సూర్యవాయువులు భూమి శీతగుణములను శశింపజేస్తుంది. కావున ఆ సమయములలో తిక్త, కషాయ, కటు (కారం) రసములు యథాక్రమముగ (అనగా శిశిరఋతువు నందు తిక్తరసము, గ్రీష్మ ఋతువునందు కటురసము, వసంత ఋతువు నందు కషాయ కటు రసము) బలవత్తరమైనవి.

ఇక దక్షిణాయణంలో శీతముగ, మృదువుగ, స్నిగ్ధముగ నుండు, మేఘ, వర్ష, వాతములచే భూమియందు తాపము శమించి సామ్యగుణ మధికముగ నగుట వలన సంద్రుడు బలవంతుడుగను, సూర్యుడు దుర్బలుడుగను నగుచున్నాడు. కావున అట్టి కాలమునందు అమ్ల, లవణ, మధుర రసములు యథాక్రమముగ బలవత్తరం.

శీతస్వభావముగల హేమంత శిశిరఋతువుల యందు మనుజులకు మిక్కుటముగ బలము కలుగుతుంది. వర్ష గ్రీష్మ ఋతువులలో స్వల్పముగ బలము కలుగుతుంది. శరద్వసంత ఋతువులయందు మధ్యమ బలము కలుగుతుంది.

దిక్కులు, సూర్యుడు, పొగవలె ధూమ్ర వర్ణముగ, మందముగ, మంచుచే కలతధారి వుండే మండలములు గలవిగ నుండును. ఉత్తరపుగాలి శైత్యమువలన రోమాంచమును కలుగజేయును లొద్దుగ, ప్రేంకణము; పొన్న, ఉప్పి, మొదలగు వృక్షములు పుష్పించి ప్రకాశిస్తాయి. ఏనుగు ఆడమేక, దున్నపోతు, గుర్రము, కాకి, వంది ఇవి మదముతో కూడివుంటాయి. నదులు మంచు సమూహముచే కప్పబడి లోన మునిగి వుండే మత్స్యములతో కూడికొని వుంటాయి. నెయ్యి మొదలగు ద్రవ్యములు ఉష్ణముగ వుంటాయి.

పై విషయములన్ని మహా ఋషుల వాక్యములు—ఇక హేమంత ఋతువు చర్య:

బలిష్టుడుగనుండే పురుషుని జఠరాగ్ని హేమంత ఋతువులో శీత సంబంధము వలన వృద్ధి జెందుతుంది. అంటే రోమ కూపముల మూలంగా జఠరాగ్ని జ్వాల వెలువడకుండ శీత వాతాదుల స్రోతో మార్గముల నడ్డగించి లోపలనే ప్రవేశింప జేయుటవలన జఠరాగ్ని బాగా వృద్ధి జెందునని భావం అలా వృద్ధి జెందిన జఠరాగ్ని భుజించిన ఆహారమును బాగుగా పచనము చేస్తుంది పచనమైన యాహారమువలన అధికముగ బలము గలుగుతుంది. కాబట్టి హేమంతమునందు జఠరాగ్నికి తగినంత ఆహారము లేదంటే అది వాతముచే ఉద్దీపిమ జెంది రసాది ధాతువులను పచనము చేస్తుంది.

అందువల్ల వృష్టి వాతము వీనితోకూడి యుండు దినమునందు క్లేపమును వాతమును శమింప జేయనదిగ, శుష్కముగ, లఘువుగ, స్నిగ్ధముగ, ఉష్ణముగ, అమ్లముగ, లవణముగ నుండు భోజనమును సేవించాలి. మధురీ, అమ్ల లవణ రసములను హేమంత ఋతువునందు విశేషంగా సేవించాలి. అలాఅని ఇతర ఋతువులయందు విశేషముగా సేవింపరాదు.

మరికొన్ని వివరాలు వచ్చేవారం.

ఏలూరులో స్వాతి తిరునాళ్ జయంత్యుత్సవం

శ్రీ త్యాగరాజ గానసభ ఆధ్వర్యాన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఏలూరు, మే 13— శ్రీ త్యాగరాజ గానసభ ఆధ్వర్యాన స్థానిక పై. యమ్. హెచ్. ఏ. హాలులో మొన్న ఎనిమిదవ తేదీన మహారాజా స్వాతి తిరునాళ్ 150 వ జయంత్యుత్సవం జరిగింది. శ్రీ నీలంరాజు వెంకట శేషయ్య సభకు అధ్యక్షత వహించారు.

చిరంజీవులు మల్లాది సూరిబాబు, రామకృష్ణల ప్రార్థనా గేయంతో కార్యక్రమం ప్రారంభమైంది. శ్రీ కంభంమెట్టు వెంకట నుబ్బారావు వచ్చినవారికు స్వాగతం చెప్పి, వక్తలను పరిచయం చేశారు.

గాయకరత్న, సంగీత గురుకులపతి శ్రీ చిలకలపూడి వెంకటేశ్వరశర్మ శ్రీ స్వాతి తిరునాళ్ జీవిత విశేషాలను వివరించారు. త్యాగరాజ ముత్తుస్వామి దీక్షితులు, శ్యామశాస్త్రి వంటి సంగీత పితామహులకోవకు చెందినట్టి వారు శ్రీ తిరునాల్ అని ఆయన శ్లాఘించారు.

శ్రీ అద్దంకి శ్రీరంగాచార్యులు వందన సమర్పణ చేశారు. తర్వాత ఆలిండియా రేడియో విజయవాడ కేంద్రానికి చెందిన కుమారి శ్రీరంగం గోపాలరత్నం గానకచేరీ జరిగింది. శ్రీయుతులు ఎన్. నిహెచ్. కృష్ణమాచార్యులు వయొలిన్, కె. హనుమంతరావు మృదంగం వాయించారు.

ఈ ఉత్సవానికి శ్రీయుతులు ఈదర వెంకట్రామయ్య, సామవేదం జానకి రామశర్మ, కొండముది శ్రీరామచంద్రమూర్తి ప్రభృతులు హాజరయ్యారు.

విజయనగరం సంగీత కళాశాలలో

విజయనగరం మహారాజా ప్రభుత్వ సంగీత కళాశాలలో ఇటీవల స్వాతి తిరునాళ్ మహారాజా నూట ఏబదియవ జయంత్యుత్సవము వైభవోపేతంగా జరిగినది. సభకు సంస్కృత కళాశాల మాజీ అధ్యక్షులు శ్రీమాన్ నరసింహాచార్యులు అధ్యక్షత వహించారు. సంగీత కళాశాలాధ్యక్షులు శ్రీ ద్వారం భావనారాయణరావు, స్వాతి తిరునాళ్ మహారాజా జీవిత చరిత్రను వివరించారు.

శ్రీ యుతులు సుదర్శనం అప్పలాచార్యులు, ద్వారం దుర్గా ప్రసాదరావు, పి. రాజాగోపాలరావు, కె. జోగారావు, శ్రీమతి కె. బి. టి. సుందరమ్మగారలు స్వాతి తిరునాళ్ రచనలు గానము చేశారు. విమ్మట ప్రిన్సిపాల్ ద్వారం భావనారాయణరావు ద్వారం దుర్గాప్రసాదరావు వైలిన్, వంకాయల నరసింహమూర్తిగారి మృదంగంతో చారుకేశి రాగములోని, కృపయాపాలయ అనుకీర్తనను చక్కగా గానము చేశారు. తదనంతరము కుమారి శేషుబాయి, స్వరజతిని నాట్యప్రదర్శన జరిగినది. శ్రీ కె. వీరభద్రరావు, శ్రీ పి. వి. కె. శర్మ, శ్రీ విజయేశ్వరరావు, శ్రీ దాగంటి గంగబాబుగార్లు వాయిద్యగోష్ఠి జరిగినది.

గుడివాడలో వేదాంత జ్ఞాన సభలు

గుడివాడ, మే 13—శ్రీ వ్యాసాశ్రమ సంస్థాపకులు బ్రహ్మీభూత శ్రీ పద్గురు మళయాళ స్వాములవారి శిష్యులు శ్రీ విమలానందస్వాముల వేదాంతజ్ఞాన సభలకు అధ్వర్యం వహించడానికి ఇటీవల ఇక్కడకు వచ్చిన సందర్భంలో ఆహ్వాన సంఘంవారు వారికి స్వాగతం చెప్పి మేళతాళాలతో సభాస్థలికి తీసుకొని వచ్చారు "గీతాంజలి" సంపాదకులు శ్రీ రామకృష్ణానంద స్వాములవారు, శ్రీమతి సాధ్వి జనాబాయమ్మ సభలో పాల్గొన్నారు.

శ్రీ ప్రణవానంద స్వాములవారు గీతలో బోధించిన త్యాగాన్ని వివరించారు.

కార్యనిర్వాహకవర్గ సభ్యులు శ్రీ నూరపునేని వేణు గోపాలరావు వందన సమర్పణ చేశారు.

విశాఖపట్నంజిల్లా యువజన కాంగ్రెసు మహాసభలు

మే చివరిలో జరపడానికి సన్నాహాలు

విశాఖపట్నం, మే.13-విశాఖ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రథమ మహాసభ మే చివరిలో శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షతను పెందుర్తిలో జరపడానికి, శ్రీ నీలం సంజీవ రెడ్డిని సభా ప్రారంభకులుగా ఆహ్వానింతడానికి జిల్లా యువజన కార్యవర్గం నిర్ణయించింది.

మొన్న రెండవ తేదీన గాజువాన్‌లో జరిగిన జిల్లా యువజన కాంగ్రెసు కార్యవర్గం సమావేశం శ్రీ ఎన్. ఆర్. ఎన్. ఎ. అప్పలనాయుడు అధ్యక్షతను జరిగింది.

ఈ మహాసభ నిర్వహణకు ప్రముఖులతో కూడిన ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటుచేశారు.

విశాఖపట్నంలో ఫ్లోటింగ్ డాక్‌కు ఐదులు అన్నివిధాల ఉపయుక్తమైన డ్రైడాక్‌ను నిర్మించాలని కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ మరొక తీర్మానం చేశారు.

గాజువాన్ సమీపంలో గల పెదదిబ్బ పాలెం అగ్ని బాధితులకు తక్షణ సహాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ వేరొక తీర్మానం చేశారు.

సాలతో వేడలకు, పసరులకూ, కాయెత్తులకు, రక్షరేకులకూ దుర్వ్యయం చేయకుండా వీలయితే ఆ డబ్బు ప్రభుత్వపు సంస్థలకు మదుపు పెట్టవచ్చు. పైసాలు చేరుస్తూవుంటే రూపాయలు వాటంతట అవే అవుతాయి" అన్నట్టు, ఈ విధంగా స్త్రీలు మహిళలందరు కొంత కొంతధనం ప్రభుత్వానికి అందచేస్తే ప్రస్తుత ఆర్థికయిక స్థితిలో దేశరక్షణకూ, ముందు ముందు, ఆ ధనం మన స్వీయరక్షణకూ వినియోగ పడుతుంది.

వర్గీకృత ప్రకటనలు

సవరణ

10-5-63 వ తేదీన "ఆంధ్రజ్యోతి"లో ప్రకటించబడిన కొడాలి పంచాయతీ పెండరులో "రోడ్లు మెటల్" చేయుటకు బదులు "రోడ్లు మెరక" చేయుటకు అని చదువుకొనవలెను.

నోటీసు

తెనాలి ఉత్పత్తి, వినిమయదారుల సహకార సంఘముగా స్థాపింపబడి, దరిమిలా తెనాలి న్యూ స్టోర్సు నెం N 1138 గా పునర్నిర్మింపబడి ఆంధ్రప్రదేశ్ సహకారసంఘముల రిజిస్ట్రారువారి Rc 32620/57 F dated 20-5-57 ఆర్డరులో సదరు సంఘముయొక్క రిజిస్ట్రేషను రద్దు కావింపబడినది. రద్దు చేయబడిన తేదీ నాటికి సదరు స్టోర్సులో విల్వయున్న షేరుదార్లకు వారి కివ్వదేలిన షేర్లపై నూటికి 50 వంతుల చొప్పున దామేషాగా చెల్లించుటకు లిక్విడేటరుగారికే విర్ణయించబడినది. అట్లు యివ్వదేలిన మొత్తములను ఆర్మిషన్ రిజిష్టరులో నమోదయిన అడ్రసులకు మనియార్డరు ద్వారా వారను చేయబడుచున్నవి. కాని పూర్తి వివరములు లేని కేసులలో తగు తర్యగైకొనుటకుగాను పై సంఘములో రద్దు తేదీనాటికి విల్వ యున్న మెంబర్లందరిని యీ దిగువ వివరములు వెంటనే. లిక్విడేటరుగారికి తెలియపరచవలసినదిగా కోరడమైనది.

1. అర్మిషన్ నెంబరు. 2. పూర్తిపేరు, 3. తండ్రి లేక భర్త పేరు, 4. గ్రామము. 5. పూర్తి పోస్టలు అడ్రసు.

పై వివరములను 31-5-63 తేదీలోగా Co-operative Sub-Registrar (Stores) Guntur & Liquidator Tenali New Stores, C/o, Deputy Registrar of Co-operative Societies, Guntur-2 వారికి ఆయా గ్రామ మునసబులు వారిచే సర్టిపై చేయించి పంపవలెను. సదరు పూర్తి వివరములు వచ్చిన కేసులకే మనియార్డర్లు పంపబడును. పై తేదీ లోగా పంపని కేసుల తాలూకు మొత్తములు గుంటూరు జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంకి గుంటూరు బ్రాంచిలో అనామతుక్రింద వుంచబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

(సం) కో-ఆపరేటివ్ సబ్ రిజిస్ట్రార్,
(స్టోర్సు) గుంటూరు అండ్ లిక్విడేటర్
తెనాలి న్యూ స్టోర్సు.
గుంటూరు, 10-5-63.

నోటీసు

ఇటూరు ఉత్పత్తి, వినిమయదారుల సహకార సంఘముగా స్థాపింపబడి దరిమిలా నెం. N 1129 ఇటూరు మార్కెటింగ్ సంఘముగా పునర్నిర్మింపబడి ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల రిజిస్ట్రారు వారి Rc 136869/55 F dated 26-12-55 లో రిజిస్ట్

"దేశం పటిష్ఠం కావాలంటే మన పంచవర్ష ప్రణాళికలను అమలు జరిపి తీరాలి"

నినాదాలతో గాక కష్టించి పనిచేయడంద్వారా చైనాసవాల్‌ను ఎదుర్కొనాలని నెహ్రూ ఉద్బోధ

లక్నో, మే 12— దేశం పటిష్ఠం కావాలంటే మనం పంచవర్ష ప్రణాళికలను అమలు జరిపి తీరాలని ప్రధాని నెహ్రూ నేడిక్కడ స్పష్టంచేస్తూ నినాదాల ద్వారా గాక కష్టించి పని చేయడం ద్వారా చైనా దురాక్రమణ వల్ల ఏర్పడిన సవాల్‌ను మనం ఎదుర్కొనవలసి వున్నదన్నారు.

ఉత్తరప్రదేశ్ ఆర్య ప్రతినిధి సభ వజ్రోత్సవాలను శ్రీ నెహ్రూ ప్రారంభిస్తూ చైనా దాడివల్ల ఏర్పడిన ప్రస్తుత అత్యవసర పరిస్థితి మనకు మేలు చేకూర్చగలదని, దీనివల్ల ఆర్థిక, రక్షణ రంగాలు రెండింటిలోను దేశం పటిష్ఠం కాగలదని అన్నారు.

దేశాన్ని నిజంగా పటిష్ఠం చేయాలన్న భావం ప్రజలకు వుంటే వారు అధికోత్పత్తి సాధనకు యత్నించాలని శ్రీనెహ్రూ కోరారు.

చైనా దాడి జరిపినందుకు మనం తికమక పడరాదని ఆయన అన్నారు.

కొందరు సూచిస్తున్నట్టు మొత్తం దేశ ప్రజలందరకు సైనిక శిక్షణ ఇచ్చినంతలో దేశం పటిష్ఠం కావడం జరగబోదని, దేశ రక్షణకు శాస్త్రీయ, సాంకేతిక విధానాల ద్వారా ఆర్థికాభివృద్ధిని సాధించడం అవసరమని ఆయన అన్నారు.

శాస్త్రీయ, సాంకేతిక రంగాలలో అభివృద్ధిని సాధించినందునే చైనా నేడు బలీయమైన దేశంగా రూపొందినదని, ఇండియా కూడా ఈ రంగాలలో అభివృద్ధిని సాధించాలని నెహ్రూ వివరించారు.

ఇండియా అలీన విధానాన్ని గురించి ప్రధాని నెహ్రూ ప్రస్తావిస్తూ అది మనదేశ సంప్రదాయాలకు, సంస్కృతికి అనుగుణమైన విధానమన్నారు.

స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత అలీన విధానాన్ని అనుసరించాలని మనం నిర్ణయించుకున్నామని ఆయన అన్నారు.

ఇది మతాలకు, రాజకీయాలకు గాక శాస్త్రీయాభివృద్ధికి తత్వచింతనకు ప్రాధాన్యగల యుగమని ఆచార్య వినోబాభావే చెప్పిన మాటలకు శ్రీ నెహ్రూ ఈ సందర్భంలో ఉదహరించారు.

ప్రపంచం నేడు క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నదని, మరొక ప్రపంచ యుద్ధం ఎప్పుడు సంభవించగలదో ఎవరూ చెప్పలేరని శ్రీ నెహ్రూ తెలుపుతూ అన్ని సమస్యలను మనం ధైర్యంతో ఎదుర్కొనవలసి వున్నదన్నారు.

విద్రా ముద్రితమైన భారత జాతిని మేల్కొల్పిన రాజా రామమోహనరాయ్, రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద, మహాత్మా గాంధీవంటి మహనీయులు పేర్కొన్న ఉన్నత ఆదర్శాలను మనం దృష్టిలో పెట్టుకొనాలని శ్రీనెహ్రూ సూచించారు.

ప్రధాని నెహ్రూ లక్నో రాక

లక్నో, మే 12— ప్రధాని నెహ్రూ కాన్పూర్ నుంచి నేటి మధ్యాహ్నం ఇక్కడకు వచ్చారు. విమానాశ్రయంలో వేలాది ప్రజలు ఆయనకు అఖండ స్వాగతమిచ్చారు.

"ప్రతిగ్రామానికి మ్యూజియం నెలకొల్పాలి"

ప్రధాని నెహ్రూ సూచన

లక్నో, మే 12—ఒకదేశ చరిత్రకు మ్యూజియం ప్రతిబింబం వంటిదని ఇది భూత, వర్తమాన కాలాల మధ్యగల సంబంధాన్ని తెలియజేస్తుందని ప్రధాని నెహ్రూ చెప్పారు.

ఇక్కడి జ్యూయలాజికల్ గార్డెన్స్‌లోని స్టేట్ మ్యూజియంకు శ్రీ నెహ్రూ నేడిక్కడ ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో మాట్లాడుతూ మ్యూజియం శతాబ్దాలుగాగల సంస్కృతిని, మానవ పురోగతిని ప్రతిబింబిస్తుందని వివరించారు.

దేశంలో మ్యూజియంలను అధిక సంఖ్యలో నెలకొల్పాలన్నారు.

బాల బాలికలు తమ దేశ ప్రాచీన చరిత్ర సంస్కృతులను పాఠశాలలలో కంటే మ్యూజియంల ద్వారానే విశేషంగా తెలుసుకొనగలరని ఆయన పేర్కొన్నారు.

మ్యూజియంల ప్రాముఖ్యాన్ని ప్రపంచమంతటా గుర్తించారని కొన్ని దేశాల రాజధాని నగరాలలోగల మ్యూజియంలు ఆ దేశాల పూర్తి చరిత్రను తెలిపేవిగా వున్నవని ఆయన అన్నారు.

ప్రతి గ్రామంలోను, అది ఎంత చిన్నదైనప్పటికీ, ఒక మ్యూజియాన్ని నెలకొల్పాలని శ్రీ నెహ్రూ సూచించారు.

మ్యూజియం నేడెంతో అవసరమని, ప్రత్యేకించి గ్రామాలలో వున్న బాలలకు వీని వుపయోగం చాల కలదని ఆయన వ్రాశ్చారు.

పట్టణాలు, నగరాలలో పెద్దవారికి ఉపయోగించగల ప్రత్యేక మ్యూజియంలను నెలకొల్పవచ్చునని చెప్పారు.

చైనా దురాక్రమణ

సంఘటిత శక్తిద్వారా ఎదుర్కొనాలని శ్రీ నెహ్రూ విజ్ఞప్తి

కాన్పూర్, మే 12— ప్రజల సంఘటిత శక్తిద్వారా చైనా దురాక్రమణను ఎదుర్కొనాలని ప్రధాని నెహ్రూ నేడు ఇక్కడ జరిగిన ఒక సభలో విజ్ఞప్తి చేశారు.

ఈ సభలో ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ ఇంకా ఇలా వివరించారు:

"మన తృతీయ ప్రణాళిక దేశ రక్షణ కృషిలో ఒక భాగమని గుర్తించాలి. దీనివి మనం విడిచిపెట్టజాలము. ప్రజలు ద్విముఖమైవున్న రక్షణ దేశాభివృద్ధి బాధ్యతలను సంతోషంతో స్వీకరించాలి. ప్రతిదానికి బయట వారి సహాయంపై మనం ఆధారపడరాదు. మన రక్షణ పరికరాలను, ఆయుధాలను స్వదేశంలోనే ఉత్పత్తి చేసుకొనాలి ఈ కృషి కొనసాగిస్తూనే మిత్ర దేశాల సహాయాన్ని కూడా పొందుతాము.

"చైనా దురాక్రమణ మనదేశానికి కొత్త సమస్యలను తెచ్చిపెట్టింది. చైనావారు పెద్దయెత్తున జరిపిన దాడివల్ల, దేశాల మధ్య వుండవలసిన సంబంధాలకు సంబంధించిన ప్రధానమైన సమస్య తలయెత్తింది. దియోలి శిబిరంలో వున్న చైనీయుల పట్ల భారత ప్రభుత్వం అనుచితంగా ప్రవర్తించినట్టు చైనా వారు విష్పవారంతో కూడిన ఆరోపణలు చేస్తున్నారు. కాని ఈ ఆరోపణలు నిరాధారమైనవని బుజువు చేశాము.

"మనం కేవలం కేకలువేసినంతమాత్రాన, ప్రదర్శనలు, ఊరేగింపులు జరిపినంతమాత్రాన చైనావారిని మన భూభాగం నుంచి తరిమివేయజాలము.

"ఇది ఇలా వుండగా పాకిస్తాన్ సమస్య ఒకటి ఇప్పుడు మనముందు వున్నది. పాక్ ప్రభుత్వం కమ్యూనిజాన్ని ఎదుర్కొనడానికి పశ్చిమ రాజ్యాలు సైనిక సంధిలో తలదూర్చింది. పైగా కమ్యూనిస్టు చైనాతో సరిహద్దు ఒడంబడికను కూడా కుదుర్చుకున్నది.

"ఇండియా, పాకిస్తాన్‌లు అన్నివిధాల సమష్టి సంప్రదాయాలుగల పొరుగు దేశాలని అందుచేత రెండు ప్రత్యేక దేశాలుగానే మిత్రత్వంతో మనగలగాలని ఇండియా ఆది నుంచి చెబుతునే వున్నది. కాని మన కృషి మాత్రం ఫలించడంలేదు.

"చైనా దురాక్రమణ ఫలితంగా దేశం అత్యంత క్లిష్టస్థితిలో వున్న సమయంలో ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకుని వారి ప్రయోజనాలను సాధించుకొనడానికి తీవ్రమైన ఒత్తిడి తెస్తున్నది. కాని ఎన్ని ఇబ్బందులకు గురి అయినప్పటికి వారి అనుచితమైన కోర్కెలను మనం అంగీకరించజాలము.

నేటి అత్యయిక పరిస్థితిలో రైతులు, కార్మికులు, ఇతర వర్గాలవారు కష్టించి పని చేసి, ఉత్పత్తులను ఇతోధికం చేయవలసి వున్నది. అయితే ఈ క్లిష్ట సమయంలో ప్రతిపక్షాలు కాంగ్రెస్‌పై ఆరోపణలు చేసి సంస్థ పట్లకుబడిని తగ్గించడానికి ప్రయత్నిస్తున్నందుకు నేను చాల విచారిస్తున్నాను. కాబట్టి వాస్తవ పరిస్థితులను వివరించి చెప్పడమే మన కర్తవ్యం."

తొలి డీసెల్ రైల్వే ఇంజన్ నిర్మాణం

త్వరలోనే పూర్తి కాగలదట

న్యూఢిల్లీ, మే 12— త్వరలోనే తొలి డీసెల్, తొలి ఏ. సి. రైల్వే ఇంజన్‌ల నిర్మాణం పూర్తి కాగలదని భావిస్తున్నారు.

చారణాపిలోని డీసెల్ లోకోమోటివ్ వర్క్స్‌లో డీసెల్ రైల్వే ఇంజన్‌ల నిర్మాణం జరుగుతున్నది. వచ్చే సంవత్సరారంభంనాటికి ఈ కర్మాగారంలో తొలి డీసెల్ ఇంజన్ నిర్మాణం పూర్తి అవుతుందని భావిస్తున్నారు.

చిత్తరంజన్ లోకోమోటివ్ వర్క్స్‌లో 21 డి. సి. ఎలక్ట్రిక్ ఇంజన్‌ల నిర్మాణం పూర్తి కావచ్చింది. అందులో 25 కె. వి. ఎ. సి. రైల్వే ఇంజన్‌ల నిర్మాణాన్ని ప్రారంభించారు. తొలి ఏ. సి. రైల్వే ఇంజన్ రానున్న కొన్ని మాసాలలోనే తయారు కాగలదని భావిస్తున్నారు.

నేపాల్, పాకిస్తాన్‌ల మధ్య దౌత్య సంబంధాలు

శాశ్వత పద్ధతిపై ఏర్పాటుకు నిర్ణయం

ఖట్మాండూ, మే 12—నేపాల్, పాకిస్తాన్‌లలో దౌత్య కార్యాలయాలను నెలకొల్పాలని నిర్ణయించారు.

ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్, నేపాల్ సందర్శన ముగిసిన సందర్భంలో రాజా మహేంద్రతో కలసి చేసిన సంయుక్త ప్రకటనలో పై విషయాన్ని వెల్లడించారు.

పాకిస్తాన్, నేపాల్‌ల మధ్యగల సంబంధాలు అభివృద్ధి చెందుతున్నందుకు, ఉభయ దేశాల నాయకులు సంతృప్తి వహించారని ఆ ప్రకటనలో తెలియజేశారు.

ఈ ప్రాంతంలో తలయెత్తిన ఉద్రిక్త సమస్యలను దృష్టిలో పెట్టుకుని అన్ని సమస్యలను ఘర్షణలకు తావులేకుండా శాంతియుత విధానం ద్వారా పరిష్కరించుకొనాలని, ఈ చర్య ఆయా దేశాల వారికేగాక ప్రపంచ ప్రజల ప్రయోజనాలకు కూడా తోడ్పడగలదని పై ప్రకటనలో వివరించారు.

అయితే ఈ సమస్యలు, ఉద్రిక్త పరిస్థితులేవో పేర్కొనలేదు.

పాకిస్తాన్ కుటిల నీతి

చైనాతో చేసుకున్న సరిహద్దు ఒప్పందంపై నెదర్లాండ్స్ రాయబారి వివరణ

హేగ్, మే 12—కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకొనాలని ఇండియాపై ఒత్తిడి తెచ్చే నిమిత్తం పాకిస్తాన్ చైనాతో సరిహద్దు ఒడంబడిక చేసుకున్నదని ఈ చర్య "దౌత్యక్రీడ" వంటిదని నెదర్లాండ్స్ రాయబారి శ్రీ జె. జి. ఎ. బ్లాక్‌లాండ్ నేడిక్కడ జరిపిన పత్రికా గోష్ఠిలో అన్నారు.

ఇండియా-చైనా సరిహద్దు వివాదాన్ని ప్రస్తావించి, ఈ సమస్యపై పరిష్కారాన్ని సూచించడానికి చాలా కాలం పట్టవచ్చునని కొలంబో ప్రతిపాదనల విషయంలో ఇరువైపుల మధ్య భిన్నమైన అభిప్రాయాలు వుండడమే దీనికి కారణమని ఆయన తెలిపారు. అయితే ఈ వివాదంపై మరొకసారి యుద్ధం సంభవించే అవకాశం కలదని తాను భావించడం లేదన్నారు.

రష్యా, చైనాల మధ్య తలయెత్తిన సిద్ధాంత విభేదాలను ప్రస్తావించి ఈ రెండు దేశాల మధ్య అంతర్గతంగా విభేదాలు వున్నప్పటికి ఇరువురి వారి ప్రమాదం సంభవించినప్పుడు తిరిగి ఏకమవగలవని శ్రీ బ్లాక్‌లాండ్ వ్రాశ్చారు.

కొచ్చిన్‌కు దక్షిణంగా 25 మైళ్ళ దూరంలో వున్న పల్లిపురంలో మే 11 వ తేదీన కేంద్ర ప్రభుత్వం ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఇబుకల ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం చేస్తూ కేరళ సహజ సంపద సద్వినియోగం అత్యవసరమని సూచించారు.

దేశానికంతకు మద్యనిషేధం విస్తరణ

ప్రభుత్వ విధానంపై శ్రీ మురార్జీ ప్రకటన

పంజిం, మే 12— వెంటనేగాని, మరి కొంతకాలంలోగాని దేశమంతకు మద్య నిషేధం విస్తరించబడ గలదని, ఈ సందర్భంలో గోవాను మినహాయించడం జరుగబోదని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ నేడు స్పష్టంచేశారు.

నేడిక్కడ జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ దేశంలో ఒక వర్గంవారు మద్యనిషేధాన్ని రద్దు చేయాలని కోరగా, మరొక వర్గంవారు దానిని రద్దు చేయరాదంటున్నారని, మద్యనిషేధం అమలు కొనసాగగలదన్న విశ్వాసం తనకు వున్నదని అన్నారు.

కొన్ని ప్రశ్నలకు ఆయన సమాధానం చెబుతూ రేసులను మద్యపాన పిశాచంతో సమంగా పోల్చడం తగదన్నారు.

గోవా భవితవ్యాన్ని గురించి మురార్జీ దేశాయ్ ప్రస్తావిస్తూ ఈ విషయాన్ని నిర్ణయించు కొనవలసినవారు గోవా ప్రజలేనని ప్రధానినెహ్రూ స్పష్టంగా పేర్కొనారన్నారు.

కేంద్రపాలిత ప్రాంతాలు క్రమంగా పొరుగు రాష్ట్రాలలో విలీనం కాకతప్పదని కేంద్ర హోంమంత్రి ఇటీవల చేసిన ప్రకటనను మురార్జీ దృష్టికి తీసుకువెళ్ళగా ఆయన బదులువల్కుతూ కేంద్ర పాలిత ప్రాంతాల నిర్వహణకు విరవధికంగా కేంద్రం డబ్బు ఖర్చుపెట్ట జాలదన్నారు.

కాంగ్రెస్ వాదులకు హితవు

మార్గోవాలో నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సభలో మురార్జీ దేశాయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ వాదులు తమ నిజభేదాలను నిస్సరించి సమైక్యంతో వ్యవహరించాలని ఉద్బోధించారు.

గోవా భవితవ్యం విషయంలో తగవులాడుకొనవాదివికూడా యిక్కడి కాంగ్రెస్ వాదులను ఆయన హెచ్చరించారు.

కాంగ్రెస్ ఎన్నికలలో అవినీతి తర్యలు జరిపినట్టు వచ్చిన ఆరోపణలపై అఖిల భారత కాంగ్రెస్ సంఘం నిర్ణయాలు వచ్చేవరకు కాంగ్రెస్ తిరుగుబాటు దారులు వేచి వుండి ఆ నిర్ణయాలను వారు పాటించాలని ఆయన సూచించారు.

శ్రీ తిలక్ జాతీయ బాల్వాడీ భవనం

కావూరులో ప్రారంభోత్సవం

కావూరు, మే 13—కేంద్ర సాంఘిక సంక్షేమ సంఘంవారి ఆర్థిక సహాయంతో కొత్తగా నిర్మించబడిన స్థానిక శ్రీ తిలక్ జాతీయ బాల్వాడీ భవనానికి ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ సలహా సంఘం అధ్యక్షురాలు శ్రీమతి ఎ. శ్యామలాదేవి మొన్న రెండవ తేదీన ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీయుతులు తుమ్మల బసవయ్య, తుమ్మల సీతారామమూర్తి, శ్రీమతి అవుల జయప్రద తదితర ప్రముఖులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. శ్రీమతి తుమ్మల దుర్గాంబ అధ్యక్షులకి స్వాగతవక్త్రం సమర్పించి, నూతన పస్త్రాలిచ్చి సత్కరించారు.

శ్రీమతి శ్యామలాదేవి తమ ప్రసంగంలో సాంఘిక సంక్షేమశాఖ వారి కృషిని వివరించారు శ్రీ గొల్లపూడి వెంకటసుబ్బయ్య శాస్త్రి వందన సమర్పణ చేశారు. శ్రీమతి శ్యామలాదేవి ఇక్కడివంటి మూల్యాలు చెప్పారు.

రాష్ట్రపతి రాధాకృష్ణన్

అఫ్ఘన్ రాజుతో చర్చలు

కాబూల్, మే 12—రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ అఫ్ఘనిస్తాన్ రాజు మహమ్మద్ జహీర్‌షాను నేడు ఉదయం కలుసుకుని పన్నుప్రారంభించిన చర్చలను తిరిగి కొనసాగించారు ఉభయదేశాల ప్రయోజనాలకు సంబంధించిన అంతర్జాతీయ, ఆర్థిక సమస్యలపై వీరు చర్చలు జరిపారు.

ఈ చర్చలలో కేంద్ర మంత్రి డాక్టర్ గోపాలరెడ్డి రాష్ట్రపతి కార్యదర్శి శ్రీ ఎస్. దత్, విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ రాజేశ్వర దయాళ్, అఫ్ఘనిస్తాన్‌లో ఇండియా రాయబారి శ్రీ రామిజీలు పాల్గొన్నారు.

రెండు దేశాల అభివృద్ధి, బడుగు దేశాల అభివృద్ధి సమస్యలవల్ల ఉభయ దేశాల నాయకులు ఒకరి అభిప్రాయాలను మరొకరు తెలియజేసుకున్నారు. రెండు దేశాల మధ్యగల సౌహార్ద్ర సంబంధాలను వారి సంభాషణలలో పేర్కొన్నట్టు తెలుస్తున్నది.

రాజ్యాంగంలో చేస్తున్న మార్పులను గురించి, సాంఘిక సంస్కరణలను గురించి అఫ్ఘన్ రాజు భారత నాయకులకు వివరించినట్టు తెలుస్తున్నది.

అఫ్ఘన్ ప్రధాని డాక్టర్ మహమ్మద్ యూసఫ్, ఆయన మంత్రి వర్గసభ్యులు రాష్ట్రపతితో ఇంతకు ముందుగానే సంభాషణలు జరిపారు.

ఇటీవల ఇండియా సందర్శించిన మార్షల్ షావాలి ఖాన్‌ను రాజకుటుంబీకులలో మరికొందరు ముఖ్యులను రాష్ట్రపతి కలుసుకున్నారు.

ఇండియా, అఫ్ఘనిస్తాన్‌ల మధ్య సాంస్కృతిక సంబంధాలను పటిష్ఠం చేసుకొనడానికి ఉభయ దేశాలకు సమష్టి ప్రయోజనాలను చేకూర్చే విధంగా రేడియో కార్యక్రమాలను పెంపొందించాలని ఇండియా రేడియో, సమాచార శాఖమంత్రి శ్రీ గోపాల రెడ్డి అఫ్ఘనిస్తాన్ రేడియో శాఖమంత్రి సయ్యద్ ఖాన్ రిస్తియాలు నిర్ణయించినట్టు తెలియ వచ్చింది.

సభా హక్కుల సమస్య

రాజ్యసభలో శ్రీ భూపేష్ గుప్తా అభ్యర్థన

న్యూఢిల్లీ, మే 13 — రాజ్యసభలో మొన్న కమ్యూనిస్టు గ్రూప్ నాయకుడు శ్రీ భూపేష్ గుప్తా మాట్లాడుతూ, ఇండియా రక్షణ చట్టంపై న్యాయ శాస్త్రవేత్తల అభిప్రాయాలపై అధికార వర్గాల వ్యాఖ్యానం గురించి స్థానిక వార్తా పత్రికలలో ప్రచురించిన వార్తను సభాధ్యక్షుని దృష్టికి తీసికొనవచ్చారు

ఈ వ్యవహారం కోర్టు విచారణలో వున్నందున మొన్న జరిగిన చర్చ సందర్భంలో న్యాయ శాస్త్రవేత్తల అభిప్రాయాన్ని గురించి ప్రస్తావించడం నుంచి తనను సభాధ్యక్షుడు నివారించారని, కాని ప్రభుత్వం ప్రతికల ద్వారా ఈ సమస్యపై తన అభిప్రాయాన్ని తెలియజేసిందని, ఇది సభా హక్కులకు భంగకరమని శ్రీ గుప్తా వాదించారు.

ఈ వార్త యాథార్థ్యాన్ని గురించి తెలుసుకొనడానికి విచారణ జరిపించాలని, ఈ సమస్యను సభాహక్కుల కమిటీకి నివేదించాలని శ్రీ గుప్తా కోరారు.

ఈ టిప్పోర్టును సభ్యుడు తనకు అందజేసిన పక్షంలో తాను పరిశీలించగలనని సభాధ్యక్షుడు తెలియజేశారు.

అంధ్రప్రదేశ్ సంక్షేమ నిధి రాఫిల్

హైదరాబాద్, మే 13—ఆంధ్ర ప్రదేశ్ సంక్షేమ నిధి రాఫిల్ కమిటీ ఇటీవల ఇక్కడ సమావేశమయి, రాఫిల్ టిక్కెట్లు విక్రయాన్ని గురించి చర్చించినది.

ఈ సమావేశానికి రాష్ట్ర వైద్య శాఖ డైరెక్టర్ డాక్టర్ టి. ఎం. అబ్దుల్ కాదర్ అధ్యక్షత వహించారు.

ఈ రాఫిల్ టిక్కెట్లను ఈ సంవత్సరం సెప్టెంబర్ ఒకటవ తేదీన ఇక్కడ నిర్వహించబోతారు.

ఇంతకు పూర్వం నిర్వహించిన రెండు రాఫిల్. ఆదాయాన్ని వినియోగించి కృష్ణాజిల్లా కమిటీ 50 వేల రూపాయల వ్యయంతో ఒక భవనాన్ని నిర్మించినది. కర్నూలు జిల్లా కమిటీ ఆదుకయిలు నాటకశాలను నిర్మిస్తున్నది.

దేశ రక్షణ, ఆర్థికాభివృద్ధి

ప్రజల కృషిపై ఆధారపడి వున్నదని శ్రీ చవాన్ ఉద్బోధ

పూనా, మే 13 — దేశ రక్షణ, ఆర్థికాభివృద్ధి ప్రజల కృషి పైనే ఆధారపడి వున్నదని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ ఉద్బోధించారు.

పూనా జిల్లాలోని రైతులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో శ్రీ చవాన్ ప్రసంగిస్తూ, ప్రజలు చేసే కృషిని బట్టిమే ఇండియా ఎంతవరకు తనను తాను రక్షించుకొనగల స్థితిలో వుండగలదో తెలియగలదని చెప్పారు.

ప్రభుత్వ సహాయం కోసం ఆధారపడాలనే ధోరణిని రైతులు విడనాడాలని ఆయన ఉద్బోధించారు.

ఇప్పటివలె ఒక్క పంటచేతనే, మోడుదలలో వివిధ రకాలైన పంటలను పండించడానికి రైతులు తీవ్ర కృషి చేయాలని ఆయన కోరారు. పొడుపు వ్యయం కాగల ఆధునిక వ్యవసాయ పద్ధతులను చేబట్టి నప్పుడే రైతులు అధికోత్పత్తిని సాధించగలరని శ్రీ చవాన్ వివరించారు.

వ్యవసాయ శాఖ నిబంధితో సహకరించాలని రైతులకు ఉద్బోధించారు.

పశ్చిమ బెంగాల్‌లో భూదానం

13 వేల ఎకరాలు ఇచ్చినట్టు ముఖ్యమంత్రి వెల్లడి

కలకత్తా, మే 13—పశ్చిమ బెంగాల్‌లో ఇంతవరకు 13 వేల ఎకరాలు భూదానం ఇచ్చినట్టు ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ మొన్న ఇక్కడ పత్రికా ప్రతినిధులతో వర్తమానం చెప్పారు.

పర్తిస్తుత భరల పథకారం ఆ భూమి విలువ రెండుకోట్ల రూపాయలు వుంటుందని అంచనా వేయబడినట్టు ఆయన వివరించారు. భూదానం, గ్రామ దానాలకు అనుగుణ్యంగా పశ్చిమ బెంగాల్ భూదానచట్టం, సవరించబడుతుందని శ్రీ సేన్ చెప్పారు.

గ్రామ దానంగా ఇవ్వబడిన గ్రామాలలో వ్యవసాయ, గ్రామీణ సౌకర్యాలు అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం 20 లక్షల రూపాయలు కేటాయించిందని ఆయన చెప్పారు.

సాయంకళాశాల డిగ్రీ తరగతులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మే 13 — డిప్లమా పొందినవారు సాయంకళాశాలలో డిగ్రీ తరగతులకు హాజరుకావడానికి అనుమతించు విషయమై ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ మొన్న ఇక్కడొక ప్రకటనచేస్తూ, 1961 అంతకంటె ముందు డిప్లమాలు పొందినవారు, వారి సర్టిఫికెట్లతో ఏమి సంబంధ లేకుండా ప్రవేశ పరీక్షకు హాజరు కాచ్చునని తెలిపారు.

ఈ పరీక్షలకు హాజరుకాగోరువారు తమ దరఖాస్తులను పంపడానికి ఈనెల 20 వ తేదీ వరకు గడువును పొడిగించారు.

కాశ్మీర్ సమస్యపై మధ్యవర్తిత్వం ప్రతిపాదన

తాము ఎట్టి అభిప్రాయం వ్యక్తంచేయడానికి సమయం రాలేదని అయూబ్‌ఖాన్ ప్రకటన

ఢాకా, మే 12— కాశ్మీర్ సమస్యపై మధ్యవర్తిత్వం ప్రతిపాదనను గురించి ఎలాంటి అభిప్రాయం వ్యక్తంచేయడానికి ఇంకా తగిన సమయం రాలేదని పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నేడిక్కడ తెలిపారు.

నేపాల్‌లో నాలుగు రోజులపాటు పర్యటించిన తర్వాత పాకిస్తాన్ విదేశాంగ మంత్రి భుట్టోతో కలసి అయూబ్‌ఖాన్ నేడిక్కడికి తిరిగివచ్చారు.

విమానాశ్రయంలో ఆయన పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ మొదట్లో విడుదలయిన ప్రకటనలో కాశ్మీర్ సమస్యపై అరవసారి చర్చలు మే 15 వ తేదీనుంచి ఢిల్లీలో జరుగగలవని మాత్రమే తాను చెప్పగల నన్నారు.

కాశ్మీర్ వివాదం విషయంలో నేపాల్ అభిప్రాయం ఎలా వున్నదన్న ప్రశ్నకు అయూబ్‌ఖాన్ సమాధానమిస్తూ న్యాయ సమ్మతమైన అన్ని విషయాల వల్ల నేపాల్‌కు సానుభూతి వున్న దన్నారు.

నేపాలీలు తమకు సంతోషంతో స్వాగతమిచ్చారని, నేపాల్ చాలా చక్కటి దేశమని, వివిధ మతాల పట్ల విశ్వాసాలుగల ప్రజలు అక్కడ సఖ్యతతో జీవిస్తున్నారని అయూబ్‌ఖాన్ చెప్పారు.

కరువంగ గ్రామంలో భారత సేవక్ సమాజ్ శిబిరం

హైదరాబాద్ మే 13— మహబూబ్‌నగర్ జిల్లా కరువంగ గ్రామంలో భారత సేవక్ సమాజ్ ఆధ్వర్యాన గతనెల 26 వ తేదీ నుంచి ఈ నెల మూడవ తేదీ వరకు సేవా శిబిరాన్ని నిర్వహించారు.

ఈ శిబిరాన్ని రేవల్లి భారత సేవక్ సమాజ్ కన్వీనర్ శ్రీ పి. సుదర్శనరావు అధ్వర్యాన నిర్వహించారు. నాగర్‌కర్నూల్ జాతీయ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు ఉపాధ్యాయులు, 25 మంది విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొన్నారు.

రహదారుల మరమత్తు, మురికి నీటి పారుదల సౌకర్యాల మార్పులు మున్నగు నిర్మాణ కార్యక్రమంలో వీరు పాల్గొన్నారు. పార్లమెంటు సభ్యులు శ్రీ పి. హనుమంతరావు, శాసన సభ్యులు శ్రీ మహేంద్రనాథ్ ప్రభృతులు ఈ శిబిరాన్ని సందర్శించారు.

గుంటూరు జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి మహాజన సభ

తెనాలి మే 13— ఆంధ్ర ప్రదేశ్ మునిసిపల్, శాఖా మంత్రి శ్రీ అల్లాపాటి వెంకట్రామయ్యగారి ఏకైక పుత్రుడు శ్రీ మోహనరావు అకాల మరణానికి విచారం వెలిబుచ్చుతూ వారి కుటుంబానికి తమ గాఢ సంతాపం తెలియజేస్తూ ది గుంటూరు జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి (తెనాలి) వారు మహాజన సభలో తీర్మానించారు.

ఆగిరిపల్లి గ్రంథాలయ భవనం

మంత్రి శ్రీ అప్పారావుచే శంకుస్థాపన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హనుమాన్‌జంక్షన్, మే 13—మద్యపాన నిషేధ శాఖ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు మొన్న రెండవ తేదీన కృష్ణా జిల్లా ఆగిరి పల్లిలో గ్రంథాలయం నూతన భవనానికి శంకుస్థాపన చేశారు.

అంతకుముందు మంత్రి అడవినెక్కలంలో పార్కుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంలో శ్రీ నడూరి వీరభద్రయ్య అధ్యక్షతను సభ జరిగింది. శ్రీ ఎం. కృష్ణమూర్తిగారి యింటిలో విందుకు హాజరై శ్రీ అప్పారావు అక్కడ నుంచి ఆగిరిపల్లి వెళ్ళారు.

ఆగిరిపల్లిలో గ్రంథాలయభవనానికి శంకుస్థాపన చేసిన పిదప, మంత్రి శ్రీ అప్పారావు శ్రీ దేవులపల్లి విశ్వనాథం అధ్యక్షతను జరిగిన సభలో పాల్గొన్నారు.

ఈ సందర్భంలోనే సమితి అధ్యక్షులు శ్రీ డి. రంగారావు శ్రీ శోభనాచల యువక మండిరం కార్యాలయానికి శంకుస్థాపన చేశారు.

సభలో మంత్రికి, పంచాయతీ అధ్యక్షులు శ్రీ మాదల వెంకటేశ్వరరావు వివిధ సంస్థలవారు సన్మాన పత్రాలు సమర్పించారు.

ఈపర్యటనలో మంత్రివెంట శ్రీయుతులు అలపాటి అమృయ్య, అక్కినేని అచ్యుతరామయ్య, దండపనేని రంగారావు, నూజివీడు డిప్యూటీ కలెక్టర్, తహశీల్దార్, బి. డి. ఓ. ఇతర అధికారులు అనధికారులు వున్నారు.

మొగల్తూరు సమితి ప్రాథమికోపాధ్యాయ మహాసభలు

నరసాపురం, మే 13— మొగల్తూరు పంచాయతీ సమితి ప్రాథమికోపాధ్యాయ ప్రథమ మహాసభ ఏప్రిల్ 27 వ తేదీన కొవ్వాడలో జరిగింది. సమితి అధ్యక్షులు శ్రీ మేళం మూలాస్వామి జాతీయ పతాకాన్ని, శ్రీ దాసరి జయరాములు ఉపాధ్యాయ పతాకను ఆవిష్కరించారు. బి. డి. ఓ శ్రీ డి. ఎస్. శర్మ ముఖ్యసేవిక కుమారి డి. వసంతాదేవి, అనేక మంది ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు కూడా హాజరయ్యారు.

శ్రీ ఎస్. సుబ్బరాజు అధ్యక్షతను ప్రతినిధుల సభ జరిగింది. శ్రీ పొలిశెట్టి శేషావతారం స్వాగతం చెప్పారు.

జిల్లా సంఘం కార్యదర్శి శ్రీ డి. సత్యనారాయణరాజు సభను ప్రారంభించారు. కొంత చర్చ జరిగిన పిమ్మట సంఘాన్ని ఉపాధ్యాయ పెడరేషన్‌కు అనుబంధించడానికి తీర్మానించారు. సుమారు 200 మంది ఉపాధ్యాయి బృందం రేగింపు జరిపారు.

మహాసభకు శ్రీ నోరి రామశర్మ అధ్యక్షత వహించారు. శ్రీ ఎం. గోపాలస్వామి నాయుడు సభను ప్రారంభించారు.

శ్రీయుతులు ఎం. రామకృష్ణారెడ్డి, వి. వి. నరసింహారావు తదితరులు ప్రసంగించారు. ఉపాధ్యాయులు, బాలురు వివిధ ప్రదర్శనలలో పాల్గొన్నారు. శ్రీ అందే పిత్చయ్య బహుమతి ప్రదానం చేశారు

కమ్యూనిస్టు చైనాలో సైన్యంపై ఆధిపత్యం

పార్టీ అధ్యక్షుడు మావోసియాంగ్‌కు ధారాదత్తం చేయబడినట్టు వార్త

హాంగ్‌కాంగ్, మే 12— రా

ఇండియా, చైనాల మధ్య జరుగుతున్న పోరాటం

రెండు విభిన్న సిద్ధాంతాల సంఘర్షణ అని మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మే 13—

నేడు భారత, చైనాల మధ్య జరుగుతున్నది ప్రజాస్వామ్యం, నియంతృత్వ విధానాల మధ్య పోరాటమని కుటీర పరిశ్రమల ఉత్పత్తి శాఖ మంత్రి శ్రీ కె. రఘురామయ్య తెలియజేశారు.

మొన్న మెదక్‌లో ఏర్పాటు చేయబడిన పెద్ద బహిరంగ సభలో శ్రీ రఘురామయ్య ప్రసంగిస్తూ చైనా దురాక్రమణపట్ల దేశ భద్రతకు ముప్పు వాటిల్లినదని, ఈ ప్రమాదాన్ని ఎదుర్కొనడంలో ప్రజలు ఎట్టి త్యాగాలకైనా సిద్ధం కావాలని ఉద్బోధించారు.

చైనా దాడిని తిప్పికొట్టడానికి ఏలుగామవ రక్షణ పటాన్ని పెంపొందించుకొనవలసి వున్నదని ఆయన చెప్పారు.

ప్రజాస్వామ్య విధానాలద్వారా భారత ప్రభుత్వం ప్రజల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుస్తున్నదని, కాని ఇటీవల సంభవించిన చైనా దాడి దృష్ట్యా ఇండియా కూడా తన సైనిక బలాన్ని పటిష్టం చేసుకొనక తప్పదని ఆయన వివరించారు.

కష్టించి పాటించుకున్న స్వాతంత్ర్యాన్ని పరి రక్షించుకొనాలన్నదే నేడు భారత ప్రజలముందున్న ప్రధానమైన సమస్యఅని, అందుచేత ప్రజలు తమ శక్తిని అభివృద్ధి ప్రణాళికలను అమలు జరపడం వైపుకు కేంద్రీకరించాలని, అప్పుడే రక్షణ పాటవం కూడా పెంపొందగలదని శ్రీ రఘురామయ్య విశదీకరించారు.

విస్తరణ తత్వంగల దురాక్రమణ చైనా వారు భారత భూభాగాన్ని ఆక్రమించుకొనాలనేగాక ఇక్కడి ప్రజాస్వామ్య వ్యవస్థను కూడా కూలదోయాలని కాంక్షిస్తున్నారని, అసియాపైన, ప్రపంచంపైన ఆధిపత్యాన్ని నెరపాలనేది వారి అంతిమ లక్ష్యమని ఆయన వివరించారు.

భారత, చైనా వరిహద్దు వివాదం కొన్ని ఏళ్ళుగా కొనసాగవచ్చునని, అందుచేత ప్రజలు ఉత్సాహంతో దేశాభివృద్ధి కృషిలో పాల్గొనాలని మంత్రి ఉద్బోధించారు.

రాజకీయాధికారం విశ్రాంతం వలే పారంపర్య హక్కుగా ఎవరికీ సంక్రమించేది కాదని ఆయన అన్నారు.

శ్రీయుతులు సంజీవయ్య, రఘురామయ్య గారలు తెలంగాణ పర్యటన సందర్భంలో పంగారెడ్డి, జోగిపేట, సదాశివపేటలలో ప్రసంగాలు చేశారు.

ఈ నాయకులు వెళ్ళిన ప్రతి పట్టణంలోను వేలాది ప్రజలు అఖండ స్వాగత మిచ్చారు

సంగారెడ్డి సభలో శ్రీ సంజీవయ్య ప్రసంగం

సంగారెడ్డిలో సన్నాహం ఏర్పాటు చేసిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో శ్రీ సంజీవయ్య ప్రసంగిస్తూ చైనాలోని పాశ్చాత్యగ్రంథాలలో శాస్త్రహంకారాన్ని, విపక్షతను బోధించే పాఠాలు కలవని చైనా వారు ప్రపంచానికి అధిపతులు కావాలని, ఇండియా తదితర దేశాలు వారికి పాలితులుగా వుండాలని వారు భావిస్తున్నట్టు వివరించారు

చైనావాటిగల ఈ ప్రమాదకరమైన దృక్పథాన్ని మనం ఎన్నడు మరవరాదని ఆయన హెచ్చరించారు.

చైనా దురాక్రమణవల్ల కలిగిన పరిస్థితిని ప్రజలకు వివరించాలని కాంగ్రెసు కార్యకర్తలకు ఉద్బోధించారు.

జోగిపేటలో జరిగిన బహిరంగ సభలో శ్రీ సంజీవయ్య మాట్లాడుతూ దేశంలో పేదరికాన్ని రూపుమాపి, ఆర్థిక అసమానతలను తగ్గించడమే కాంగ్రెసు లక్ష్యమని ఉద్ఘాటించారు. ఈ సభలో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య శ్రీ వి. బి. రాజు, శ్రీ వి. వెంకటరావు తదితర ప్రముఖులు కూడా ప్రసంగించారు.

గజపతినగరం సమితి ఉపాధ్యాయ సంఘం

గజపతినగరం, మే 18— గజపతినగరం సమితి ఉపాధ్యాయ సంఘం వార్షికోత్సవం ఇటీవల శ్రీ టి. సన్యాసినాయుడు (ఎం. ఎల్. ఎ) అధ్యక్షతను జరిగింది.

సమితి అధ్యక్షులు శ్రీ ఎస్. వి. గంగరాజు ప్రసంగించారు. బి. డి ఓ శ్రీ కె. శ్రీరాములు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు వివిధ ప్రదర్శనలలో పాల్గొన్నారు. ఉదయం విజయనగరం జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎ. గోపాలరావు సమితి కార్యాలయం వద్ద పతాకాన్ని ఆవిష్కరించారు.

ఏలూరులో ఉపాకంపెనీవారి కుట్టుపని ప్రదర్శనం

ఏలూరు, మే 13—మే 19 వ తేదీనుంచి 29 వ తేదీవరకు ఏలూరు గాంధీ జాతీయ విద్యాలయంలో ఉషా కంపెనీవారి ఎలక్ట్రిక్ కుట్టుపని ప్రదర్శనం జరగనున్నది. జిల్లా కలెక్టర్ శ్రీ జి. ఆర్. నాయుడు ఈ ప్రదర్శనానికి 19 వ తేదీ సాయంత్రం ప్రారంభోత్సవం చేస్తారు.

చిలకలూరిపేటలో 60 గ్రాముల బంగారం స్వాధీనం

సెంట్రల్ ఎక్సైజ్ శాఖ అధికారులచే

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చిలకలూరిపేట మే 13— సెంట్రల్ ఎక్సైజ్ శాఖ నిర్వహించి ఇటీవల ఇక్కడ స్థానిక బంగారు వర్తకుల వద్దనుంచి 14 క్యారెట్ల పన్నెతు మించిన పన్నెగల 60 గ్రాముల బంగారాన్ని స్వాధీనపరచుకొన్నారు.

సెంట్రల్ ఎక్సైజ్ శాఖ అధికారి శ్రీ ఎన్. హరినారాయణ ఆధ్వర్యాన ఈ బంగారాన్ని మొన్న ఇక్కడ స్వాధీనపరచుకొన్నారు.

సంద్యాలలో నాటక ప్రదర్శనం

రక్షణ నిధికి రు 16 వేలు వసూలు

సంద్యాల, మే 13— సంద్యాల రెవిన్యూ డివిజన్‌లోని సమితుల రక్షణ మండలులు, సంద్యాల మునిసిపాలిటీ రక్షణ మండలి సమిష్టి ఆధ్వర్యాన రామనాథ్ టాకీసులో "జవసీ జన్మభూమి" అనే నాటకాన్ని ప్రదర్శించారు.

రక్షణనిధి సహాయార్థం బాపట్ల నేషనల్ ఆర్టు థియేటర్స్ వారు ప్రదర్శించిన ఈ నాటక ప్రదర్శనానికి జిల్లా కలెక్టర్ శ్రీ గుడుదాసు అధ్యక్షత వహించారు. ఇతర అధికార్లు, అనధికారులు అనేకమంది ప్రదర్శనానికి హాజరయ్యారు.

ఈ ప్రదర్శనం వల్ల 16 వేల రూపాయలు వసూలయ్యాయి. సంద్యాల బి. డి. ఓ శ్రీ బి గోపాల కృష్ణ వందన సమర్పణ చేశారు.

నల్లగొండజిల్లాలో రక్షణకృషి ప్రచారం

సాంస్కృతిక బృందం నియామకం

నల్లగొండ, మే 13— ప్రజాశిక్షా ప్రచారం కార్యక్రమం కింద నల్లగొండ జిల్లాలో సాంస్కృతిక బృందాన్ని నియమించారు.

చైనా దురాక్రమణపై కొత్తగా వ్రాసిన రచనల ఆధారంగా ఈ సాంస్కృతిక కృషి సభ్యులు ప్రజలలో సాంస్కృతిక ప్రదర్శనలద్వారా ప్రచారంచేస్తారు.

నల్లగొండలో ఒక ప్రజాశిక్షా సమాచార కేంద్రాన్ని యేర్పాటుచేశారు. జిల్లాలోజరగు రక్షణకృషి, ప్రజాశిక్షా పురోభివృద్ధి మున్నగు వాటిని గురించి ఈ కేంద్రంలో సమాచారం అందచేస్తారు. ఈ కేంద్రాన్ని రోజుకు సగటున రెండువందల మంది ప్రేక్షకులు వస్తున్నారు.

తేలుకుంచి గ్రామంలో శ్రమదానంతో రోడ్డు మరమ్మత్తులు

ఇచ్ఛాపురం, మే 13 — ఇచ్ఛాపురం బ్లాకు తేలుకుంచి గ్రామంలో దాదాపు 250 మంది 4 రోజులు రోడ్డు మరమ్మత్తులు, తెర్వగట్టు మరమ్మతులు శ్రమదానంతో పూర్తిచేశారు. ఈ శ్రమదానం విలువ దాదాపు 1000 రూపాయల వరకు వుంటుంది ఈ కార్యక్రమం స్వతంత్ర సేవాదళం అధ్వర్యాన నిర్వహింపబడింది. ఈ సందర్భంలో జరిగిన బహిరంగ సభకు శ్రీ సిద్ధాని సంగభూషణం (ఎస్. ఇ టి)గారు అధ్యక్షత వహించారు.

పంచాయతీ అధ్యక్షులు వందన సమర్పణ చేశారు.

ఏలూరులో రెడ్ క్రాస్ శత జయంతి

ఏలూరు మే 13— రెడ్ క్రాస్ శతజయంత్యుత్సవాల సందర్భంలో ఏలూరు పురపాలక సంఘ కార్యాలయంలో జరిగిన సభకు జిల్లా కలెక్టర్ శ్రీ జి. ఆర్. నాయుడు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు డాక్టర్ దుగ్గిరాల రాజు కె ఎం రావు, శంకర శ్రీరామారావు గార్లు ప్రసంగించారు.



హనుమాన్ జంక్షన్‌లో ఇటీవల జీవిత భీమా సంస్థ ఉద్యోగులు, ఏజంట్ల సమావేశం జరిగిన సందర్భంలో తీసిన చిత్రం. దీనిలో రాష్ట్ర మద్యనిషేధ శాఖామంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు గారిని కూడా చూడవచ్చు

వివిధ ప్రాంతాల విద్యా సంస్థల వార్షికోత్సవాల వార్తలు, విశేషాలు

హిందూపురం, మే 13— స్థానిక నేతాజి మున్సిపల్ మిడిల్ స్కూల్ ప్రథమ వార్షికోత్సవం, సారస్వత వినోదోత్సవం క్రీడోత్సవాలు శ్రీ కట్టా లక్ష్మీనారాయణయ్య అధ్యక్షతను ఇటీవల జరిగాయి.

శ్రీ టి ఎస్. కృష్ణయ్య పాఠశాల ఆవరణలో త్రివర్ణ పతాకను ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ సుబ్బరామయ్య విద్యార్థుల సైనిక వందనాన్ని స్వీకరించారు.

సాయంత్రం జరిగిన బహిరంగ సభలో ప్రధానోపాధ్యాయులు నివేదికసమర్పించారు వివిధ తరగతుల సారస్వత సంఘాల కార్యదర్శులు కె. విజయలక్ష్మి, ఇ తిమ్మప్ప ఎస్. అబ్దుల్ మునాఫ్ తమ తమ నివేదికలు చదివారు. శ్రీ కల్లూరు సుబ్బారావు ప్రసంగించారు. పాఠశాల ప్రథమ సంచికను శ్రీ ఎస్. రంగారావు ఆవిష్కరించారు. వివిధ విషయాలలో పోటీలు నిర్వహించారు. శ్రీ కోవిప్ వందన సమర్పణ చేశారు. విద్యార్థులు నాటిక శతత ప్రదర్శనలు జరిపారు.

గోవిందరావుపేట

వరంగల్లు జిల్లా గోవిందరావుపేట మాధ్యమిక పాఠశాల వార్షికోత్సవం ఇటీవల శ్రీ ఎం. కృష్ణ (ఎం ఎల్. ఎ) అధ్యక్షతను జరిగింది. శ్రీ వై. కృష్ణమూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

రాత్రికి జరిగిన బహిరంగసభలో ప్రధానోపాధ్యాయులు శ్రీ జి. కైలాసం పాఠశాల నివేదికను సమర్పించారు. ఈ సందర్భంలో ఆటల పోటీలు జరిగాయి.

గుంటూరు

గుంటూరు బ్రాడీపేటలో గల బాలానంద కేంద్రం. మాంటిస్సోరి పాఠశాల వార్షికోత్సవాలు శ్రీ బి. సూర్యనారాయణ అధ్యక్షతను ఇటీవల జరిగాయి.

శ్రీ పి. ఆదినారాయణ సభకు ప్రారంభించారు. శ్రీయుతులు పి శరభారావు ఎక్కిరాల కృష్ణమాచార్యులు, కొల్లి జవివి రెడ్డి గారలు ప్రసంగించారు. ఈసందర్భంలో బాలల చిత్రవస్తు ప్రదర్శన శాలను శ్రీ ఎం. వి ఆర్. కె. ముత్యాలు ప్రారంభోత్సవం జరిపారు.

నూజివీడు

స్థానిక శ్రీ రాజారంగయ్యప్పారాయ జిల్లా పరిషత్ బహుజార్థ సాధక పాఠశాల స్థానిక సంస్మరణోత్సవం ఇటీవల జరిగింది.

శ్రీ దన్నపనేని రంగారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు శ్రీ మేకా విద్యుత్ కుమార్ అప్పారావు ఎస్.సి.సి., ఎ. సి. సి. దళములు సమర్పించిన వందనాన్ని స్వీకరించారు. పిల్లల, సాంకేతిక ప్రదర్శనలకు శ్రీ ఐ వి. వెంకట్రావు ప్రారంభోత్సవం చేశారు.

సాయంత్రం జరిగిన బహిరంగ సభకు ముఖ్యశ్రీ ఎం ఆర్. అప్పారావు అధ్యక్షత వహించారు. సభా ప్రారంభంలో పాఠశాల విద్యార్థులు "నూజివీడు అప్పారాయ చరిత్ర" బుర్రకథను చెప్పారు. ఉపాధ్యాయ సంఘం తరపున శ్రీ టి. సుబ్రహ్మణ్యం వందన పత్రం చదివారు.

శ్రీ ఎం. ఆర్. అప్పారావు తమ ప్రసంగంలో విద్యాలయాలు రాజకీయాలకు దూరంగా వుండాలని, విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను సముపార్జించాలని ఉద్బోధించారు. శ్రీయుతులు కె సుబ్రహ్మణ్యం, ఆర్. సత్యనారాయణ, ఐ. వి. వెంకట్రావు ఎస్. వి జి. ఆర్. నరసింహారావు తదితరులు ప్రసంగించారు.

ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. వెంకటాచార్యులు నివేదికను సమర్పించారు. శ్రీ నరసింహారావు వివిధ వ్యసంగాలలో గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు

పతుత్వ పరీక్షలలో అధిక మార్కులు తెచ్చుకొనే విద్యార్థికి చేస్తే పతకాన్ని ఈ పాఠశాల విద్యార్థి వి. నాగేశ్వరరావుకు యిచ్చారు. విద్యార్థులు వివిధ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

నెల్లూరు

నెల్లూరులో శ్రీల కళాశాల స్థానిక సమితులలో సరియైన సహకారం లభించక పోవడం లోపమేయమని, ఈ అవకాశాన్ని జార విడుచుకోవడం శ్రేయస్కరం కాదని ఇటీవల ఇక్కడ వి ఆర్. ని హయ్యర్ సెకండరీ స్కూల్ వార్షికోత్సవాలకు అధ్యక్షత వహిస్తూ, నెల్లూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఆనం సంజీవరెడ్డి వివరించారు.

పాఠశాల విద్యార్థి నాయకుడు శ్రీ మాదవరామ కిషోర్ అతిథులకు స్వాగతం చెప్పారు

శ్రీ ఆనం సంజీవరెడ్డి వార్షికోత్సవాలకు అధ్యక్షత వహిస్తూ, పరియైన స్థలం అభావం కారణంగా నెల్లూరులో శ్రీల కళాశాల స్థాపన యత్నాలు దాదాపు ఒక సంవత్సరం నుంచి జయప్రదం కావడం లేదని, కళాశాల యేర్పాటుకు శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి రెండులక్షల రూపాయలు విరాళంగా యివ్వగలమని ప్రకటించినప్పటికి ఈ విషయంలో జాగు జరగడం నిజంగా శోచనీయమని అన్నారు. కస్తూరి దేవి బాలికల హయ్యర్ సెకండరీ స్కూల్ ఆవరణలో శ్రీల కళాశాల స్థాపనకు స్థలం కేటాయించాలని ఆయన శ్రీ తిక్కవరపు రామిరెడ్డి వ్యక్తిగతంగా విజ్ఞప్తి చేశారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కె రామలింగారెడ్డి నివేదికను సమర్పించారు. పాఠశాల సాహిత్య సంఘం కార్యదర్శి శ్రీ సి హెచ్ వి. రమణరావు వివిధ కార్యకలాపాలపై నివేదికను సమర్పించారు. పాఠశాల సంచికను శ్రీ కోట సుబ్రహ్మణ్యశాస్త్రి ఆవిష్కరించారు

నెల్లూరు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఎన్. చంద్రశేఖరరెడ్డి ప్రసంగిస్తూ, ఈ సంవత్సరం జిల్లాలలో ఎస్. ఎస్. ఎల్ సి పరీక్షలలో అధిక మార్కులను పొందిన విద్యార్థికి బంగారు పతకం యివ్వాలని నిర్ణయించినట్లు ప్రకటించారు.

శ్రీ మాదుపూరు కోదండరామిరెడ్డి కూడా ప్రసంగించారు.

జిల్లా విద్యాధికారి శ్రీ బి స్వామిదాస్ ప్రసంగిస్తూ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రుల మధ్య సహకారం వుండాలని సూచించారు. శ్రీ ఎ పద్మనాభరెడ్డి బహుమతులను పంచిపెట్టారు.

పాఠశాల క్రీడోత్సవాలలో శ్రీ జి. మదనగోపాల్ జట్టు ఫుట్‌బాల్‌లోను, శ్రీ కపకం బాబు జట్టు చెడుగుడులోను, పరుగుపోటీలో శ్రీ జి. మదనగోపాల్, శ్రీ వి. రమణయ్య గెలుపొందారు.

కొల్లూరు

గుంటూరు జిల్లా కొల్లూరు పరిషత్ ఉన్నత పాఠశాల సాహిత్య సంఘ వార్షికోత్సవం ఇటీవల విద్యాశాఖ ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ ఆదినారాయణ అధ్యక్షతన జరిగింది. శ్రీ ఆదినారాయణ ప్రసంగిస్తూ ప్రస్తుత విద్య విధానం గురించి సమీక్ష చేయవలసిన అవసరం ఎంతైనా

(మిగతా 8 వ కాలంలో)

గాజులరేగలో ఘోర అగ్నిప్రమాదం

650 యిండ్లు దగ్ధం: 150 వేల ఆస్తి నష్టం

తత్వర సహాయానికి కేంద్రమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి హామీ

విజయనగరం, మే 13—

గాజులరేగ గ్రామంలో మొన్న ఎనిమిదవ తేదీ ఉదయం సంభవించిన ఘోరమైన అగ్ని ప్రమాదంలో 650 ఇళ్లకు పైగా దగ్ధమైనాయి. దాదాపు 150 వేల రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగినట్టు అంచనా వేశారు.

కొన్ని పశువులు కూడా ఈ ప్రమాదంలో కాలిపోయి మరణించినట్టు తెలుస్తున్నది.

ఈ ప్రమాదంలో హరిజనవాడ పూర్తిగా దగ్ధమైంది. హరిజనులతోపాటు రజకుల మొదలైన పేదవర్గాల వారి ఇండ్లు కూడా ప్రమాదానికి లోనయ్యాయి.

హరిజనవాడలోని ప్రాథమిక పాఠశాల పూర్తిగా కాలిపోయింది. ఈ వార్త తెలిసిన వెంటనే విజయనగరం తహసీల్దారు శ్రీ పి వీరభద్రస్వామి, పట్టణ హరిజన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎ. ఎ ఆర్. మూర్తి మున్సిఫు ప్రముఖులు గాజులరేగ వెళ్ళి హరిజనులకు జరిగిన నష్టాన్ని స్వయంగా తెలుసుకొన్నారు

అగ్ని బాధితులైన హరిజనులు మండు టెండలలో నీడని పడగడ్డులకు బాధపడుతూ విక్రమింక నీడలేక, కాలిపోయిన ఇండ్ల గోడల మాటుననే స్థావరాలు ఏర్పరచుకొని వుంటున్నారు.

ఈ అగ్ని ప్రమాదం జరిగిన రోజున రాజమండ్రి నుంచి భువనేశ్వర్ వెడుతున్న కేంద్ర ఉపమంత్రి శ్రీ బి ఎస్ మూర్తి విజయనగరం స్టేషన్‌లో శ్రీ ఎ ఎ. ఆర్. మూర్తి కలుసుకొని, హరిజనులకు జరిగిన ఈ అగ్ని ప్రమాదాన్ని గురించి వివరించారు.

శ్రీ బి. ఎస్. మూర్తి తన విచారాన్ని వ్యక్తం చేస్తూ, అగ్నిబాధితులకు ప్రభుత్వం సత్వరం సహాయాన్ని గురించి భువనేశ్వర్ క్యాంపు నుంచి తాను విశాఖపట్నం జిల్లా కలెక్టర్‌కు అవసరమైన ఉత్తర్వులు జారీ చేస్తానని హామీ నిచ్చారు.

మంత్రికి గాజులరేగ ఆది ఆంధ్ర సంఘం వక్షన సంఘం అధ్యక్షులు శ్రీ దాన తాతయ్య, హరిజన కాంగ్రెసు నాయకులు శ్రీయుతులు గోళ్ల తమ్మయ్య నాయుడు, ఎ. అదిరామమూర్తి తదితరులు స్వాగత మిచ్చి, పూలమాలలు వేశారు.

ఏలూరు అగ్నిబాధితులకు సహాయం

ప్రధాని నిధి నుంచి పదివేలు రానున్నదని జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ప్రకటన

ఏలూరు మే 13—జిల్లా కాంగ్రెస్ సంఘం చేసిన కృషి ఫలితంగా ఏలూరు అగ్నిబాధితుల సహాయార్థం ప్రధాని నెహ్రూ "ప్రధాని నిధి" నుంచి పదివేల రూపాయలు కేటాయించారని, ఆ డబ్బు త్వరలోనే రానున్నదని, అగ్నిబాధితులకు పంచిపెట్టనున్నామని జిల్లా కాంగ్రెస్ సంఘ కార్యదర్శి శ్రీ మాలే వెంకటనారాయణ తెలియజేశారు.

పిఠాపురం సమితి

జిల్లా కలెక్టర్‌చే షీల్డ్ బహూకరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి మే 13— 1962—63 సంవత్సరంలో పిఠాపురం పంచాయతీ సమితి జాతీయ పొదుపు ఉద్యమంలో గణనీయమైన పాత్ర నిర్వహించి, ఎక్కువ మొత్తం పెట్టుబడి పెట్టినందుకు రోలింగ్ రజతషీల్డ్ బహూకరించినట్లు జిల్లా కలెక్టర్ శ్రీ రామ్ శెట్టేపా ప్రకటించారు. ఈ సమితిలో 45,750 రూపాయలు పెట్టుబడి రూపంలో పెట్టారు తూర్పుగోదావరి జిల్లాలో 1962—63 లో మొత్తం 27, 04, 858 రూపాయల జాతీయ పొదుపు ఉద్యమం కింద పెట్టుబడి పెట్టారు.

ఈ సంవత్సరం మార్చి నెలాఖరు వరకు 49, 650 రూపాయల విలువగల ప్రీమియం బాండ్స్ విక్రయించారు.

ఏలూరు మునిసిపాలిటీ ఉపఎన్నిక

వోటర్లకు జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి అభినందన

ఏలూరు మే 13— [illegible] కాంగ్రెస్ [illegible] కార్యదర్శి శ్రీ మాలే వెంకటనారాయణ ఒక ప్రకటన చేశారు.

తునిలో వీడ్కోలు విందు సభ

తుని, మే 13—తుని రెండవ తరగతి మేజిస్ట్రేట్, తుని రోటరీ సంస్థ సభ్యులు అయిన శ్రీ జె వి. రామమోహనరావు ఆత్మకూరు బదిలీ అయిన సందర్భంలో తుని రోటరీ సభ్యులు ఏప్రిల్ 30 వ తేదీన ఉన్నత పాఠశాల ఆవరణలో వీడ్కోలు విందు ఏర్పాటు చేశారు. శ్రీయుతులు రాజా బుల్లిబాబు (ఎం. ఎల్. ఏ) మోహనరావు న్యాయాధిపతిగా చేసిన సేవను ప్రశంసించారు.

శ్రీయుతులు వెంకటరత్నం, నారాయణ రావు, లక్ష్మీవరసయ్య, నాగేశ్వరరావు, సూర్యారావు, డాక్టర్ సుబ్బాయుడు, మోహనరావుగారి గుణగణాలను శ్లాఘించారు

[5 వ కాలం తరువాయి]

కలవని చెప్పారు. శ్రీయుతులు విప్పా అప్పారావు, లక్ష్మీనారాయణ (జిల్లా వరషత్ కార్యదర్శి) జి. రాజగోపాలరావు ప్రభృతులు ప్రసంగించారు ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి ఎ. ప్రసాద్ వందన సమర్పణ చేశారు.

విశాఖపట్నం

స్థానిక శ్రీ వివేకానంద ట్యుటోరియల్ కాలేజీలో నాలుగవ తేదీన కళాశాల దినోత్సవానికి విశాఖపట్నం అసిస్టెంట్ కలెక్టర్ అధ్యక్షత వహించారు. శ్రీ కె. సోమసుందరం ప్రసంగించారు శ్రీయుతులు ఎం. వీరన్న, ఎస్. ఎ. గఫూర్ విశేషకులు సమర్పించారు. వివిధ పోటీలలో గెలుపొందిన వారికి శ్రీ ఎం. ఎ రెడ్డి బహుమతులు పంచిపెట్టారు హిందీ పరిజయ పరీక్షలో కృతార్థులైన వారికి సర్టిఫికేట్లు ప్రదానం చేయబడినవి. జగదీశ్ నృత్యబృందం వారిచే శ్రీమతి కృష్ణవేణి నృత్యకళ క్రింద భరత నాట్య ప్రదర్శన జరిగింది. శ్రీ ఎస్. ఎస్. రెడ్డి వందన సమర్పణ చేశారు.

త్రికాశవాణి

బుధవారం, మే 15

(శక 1885 వైశాఖ 25)

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత, 6-35 ప్రసార విశేషాలు, 6-45 భక్తిరంజని (హైదరాబాద్ నుంచి రిలే) 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తెలుగులో వార్తలు, 7-15 నేటి విశేషం, 7-20 తత్వరంగం - కర్నాటక కార్యక్రమం, 7-30 కష్టం శ్రీరామశాస్త్రి: వీణ 8-00 ఆంగ్లమున వార్తలు, 8-15 హైదరాబాద్ వలె, 8-30 హైదరాబాద్ వలె. మా॥ 12.30 కార్మిక కుల కార్యక్రమం 1-00 మహిళా సమాజం (హైదరాబాద్ నుంచి రిలే). 1-30 భారతదేశం - చైనా భూకంపం (దూరదర్శనం). 1-50 తెలుగులో వార్తలు. సా॥ 4-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, ప్రకటనలు, ధరలు, వాతావరణం, 7-01 తెలుగులో వార్తలు. 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-45 రణ దుందుభి 8-00 మర్దు కుప్పాయ-నాటిక-రచన: కె. విజయసారథి 8-30 జాతీయ సంవిధత, 8-40 లలిత సంగీతం, 8-55 నేటి విశేషాలు, 9-01 ఆంగ్లములో వార్తలు. 9-30 ఆంగ్ల ప్రసంగం (ఢిల్లీ నుంచి రిలే), 9-45 లలిత సంగీతం: ప్రజ్ఞ ఆంజనేయశాస్త్రి, 10-00 శిష్టు శ్రీరామశాస్త్రి: వీణ, 10-30 ఆంగ్లంలో వార్తలు, 10-30 వాతావరణ సూచన, జన గణ మన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

39.42 మీ (8355 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-00 హైదరాబాద్ ఎ వలె మా॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 అలమేలూ వెంకటేశన్ సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె. 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగులో వార్తలు. 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 షేక్‌హుస్సేన్: క్లారినెట్, 8-30 హైదరాబాద్ ఎ వలె, 9-30 హైదరాబాద్ ఎ వలె 10-01 సంగీతామృతం; వోలేటి వెంకటేశ్వర్లు. 10-35 వాతావరణ సూచన జన గణ మన ప్రసార సమాప్తి

మద్రాసు-ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6-45 మంగళగానం, 7-05 వాద్య సంగీతం, 8-00 మధుర గీతం. మా॥ 1-30 గానమంజరి, 1-50 గీతమంజరి. సా॥ 5-30 టి. ఎస్. కృష్ణమూర్తిరావు. 8-00 టి ఎస్ లలితాబాయ్, 9-00 టి ఎస్ లలితాబాయ్ 9-30 నదం జాషీ: ఎస్. శ్రీనివాసరావు 9-45 ఎస్. నటరాజన్: నాదస్వరం. 10-30 జన గణ మన వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మద్రాసు-బి

211.5 మీ (1420 కిలోసై)

ఉ॥ 6-45 మద్రాస్ ఎ వలె, 7-00 తెలుగులో వార్తలు, 7-15 వాద్యగోష్ఠి. 8-00 ఆంగ్లమున వార్తలు. మా॥ 12-00 కార్మికుల కార్యక్రమం. 1-00 కదంబం, 1 30 ఆంగ్లమున వార్తలు. 1-40 గీతమంజరి, 2-00 తెలుగులో వార్తలు. 2-00 మధురగీతం. సా॥ 6-00 ఆంగ్లమున వార్తలు. 6-20 వాతావరణసూచన,స్థానిక ప్రకటనలు.వాణిజ్య వార్తలు (ఆంగ్లం). 6-50 కదంబం, 7-00 తెలుగులో వార్తలు. 7-15 బృందగానం, 7-30 సంగీతమాల, 7-45 నేటి అవసర పరిస్థితి, మన ఆర్థిక విధానం: బాలకృష్ణ అప్పులు-ప్రసంగం డి. ఎస్. శాస్త్రి. 8-00 మద్దుకుప్పాయి-నాటిక (విజయవాడ నుంచి రిలే). 8-30 టి. ఎస్. కృష్ణమూర్తిరావు. 8-55 నేటి విశేషాలు, 9-00 ఆంగ్లమున వార్తలు. 10-30 ఆంగ్లములో వార్తలు. 10-35 జన గణ మన. ప్రసార సమాప్తి.

ది విజయవాడ క్లాత్ జనరల్ మర్చంట్స్ ఎంప్లాయీస్ యూనియన్

విజయవాడ, మే 13— ది విజయవాడ క్లాత్, జనరల్ మర్చంట్స్ ఎంప్లాయీస్ యూనియన్‌వారు ఇటీవల యూనియన్ కార్యాలయంలో శ్రీ దువ్వూరి సూర్యనారాయణ అధ్యక్షతను సమావేశమై, ఈ క్రింది కార్య నిర్వాహక వర్గాన్ని ఎన్నుకొన్నారు

శ్రీయుతులు దువ్వూరి సూర్యనారాయణ (అధ్యక్షులు). నైషధం వెంకట సుబ్బారావు నగిదిమర్రి నాగేశ్వరరావు (ఉపాధ్యక్షులు) వల్లూరి ఆంజనేయులు (ప్రధాన కార్యదర్శి) వాడేల్ల సీతారామయ్య, మాన సుబ్బారావు (సహాయ కార్యదర్శులు), కురిచేటి రామచంద్రరావు (కోశాధికారి) కొంపల్లి విశ్వనాథం, అత్యం రామలింగేశ్వరరావు, రుద్రరాజు వెంకటేశ్వరరాజు, గొడవర్తి రత్తయ్య, పి వి. ఆర్. కృష్ణారావు (సభ్యులు).

విజయవాడ రేట్ పేయర్ల సంఘం

విజయవాడ, మే 13—స్థానిక గవర్నర్ పేటలోని అరంబర్ వద్దంలో డాక్టర్ తాడికొండ కామేశ్వరరావు అధ్యక్షతను విజయవాడ రేట్‌పేయర్ల సభ జరిగింది. శ్రీయుతులు కాటూరు వెంకటసుబ్బారావు, ఎం వి. శివశర్మ, గుడివాడ పేర్రాజు, మరెల శ్రీ రామమూర్తి తదితరులు సంఘం కార్యకలాపాలను వివరిస్తూ ప్రసంగించారు.

నందిగామలో వీడ్కోలు సభ

నందిగామ, మే 13 — లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ విజయవాడ సబ్ ఆఫీసు అసిస్టెంట్ బ్రాంచి మేనేజర్ శ్రీ భాస్కరరావు నూజివీడు బదిలీ అయిన సందర్భంలో నందిగామ తాలూకా ఎల్. ఐ సి. డెవలప్‌మెంట్స్ ఆఫీసర్స్ ఏజంట్స్ శ్రీ సి. హెచ్. ఎస్. మూర్తి అధ్యక్షతన వీడ్కోలు సభ జరిపారు.

సభానంతరం శ్రీ మూర్తి తమ యింట్లో విందుఏర్పాటు చేశారు. పక్కన విజయవాడ బ్రాంచి మేనేజర్ శ్రీ ఎ వెంకటరత్నం అధ్యక్షత వహించారు. ఇదే సందర్భంలో శ్రీ భాస్కరరావు స్థానంలోవచ్చిన శ్రీ ఎ సుబ్బారావుకు స్వాగత మివ్వబడింది.

శ్రీయుతులు వై. నాగేశ్వరరావు, కె. లక్ష్మయ్య, వి. వి ఎల్. కాంతారావు, కె. సీతారామారావు, డి. హనుమంతరావు కిలారు తుంగయ్య, వి

పెట్రో-కెమికల్ పరిశ్రమల అభివృద్ధి

సలహా సంఘం ఏర్పాటుకు ఢిల్లీ నిర్ణయం

న్యూఢిల్లీ, మే 13—

కేంద్ర గనులు, ఇంధనాల మంత్రిత్వశాఖ ప్రస్తుతం పెట్రోలియం రసాయనిక ఉత్పత్తుల అభివృద్ధి సలహా సంఘం ఏర్పాటు ప్రతిపాదనకు తుదిరూపం ఇచ్చే కార్యక్రమంలో నిమగ్నమై వున్నట్టు విశ్వసనీయంగా తెలియవచ్చింది.

పెట్రోలియం, రసాయనిక ఉత్పత్తుల అభివృద్ధి సలహా సంఘం. పెట్రో - కెమికల్ పరిశ్రమల అభివృద్ధిగమనం. ఈ పరిశ్రమలలో ఎదురయ్యే సమస్యలను గురించి పరిశీలిస్తుంది. పెట్రోలు ఉత్పత్తి అభివృద్ధి సలహా సంఘం మారిగానే ఈ సంఘాన్ని ఏర్పాటు చేస్తారు.

ప్రభుత్వ రంగంలో పెట్రోలు పరిశ్రమ అభివృద్ధి చెందడంతో, పెట్రో - కెమికల్ పరిశ్రమల అభివృద్ధికి అవసరమయ్యే మూడి పరకు పన్నులు పరిస్థితి మెరుగుపడిన కారణంగా, ఈ సలహా సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

ఈ పరిశ్రమల అభివృద్ధివల్ల ఆసక్తి చూపే పెక్కుమంది పారిశ్రామికుల అభిప్రాయాలను ఈ సంఘం పరిశీలిస్తుంది.

విడిగా దూరంగా స్థాపించడంకంటె పెట్రోలు శుద్ధి కర్మాగారాల సమీప ప్రాంతంలో ఈ పెట్రో-కెమికల్ పరిశ్రమలను అభివృద్ధి చేసే విషయాన్ని గురించి కేంద్రగనులు, ఇంధనాల మంత్రిత్వశాఖ ఆలోచిస్తున్నట్టు తెలుస్తున్నది.

పారిశ్రామిక విధాన తీర్మానాన్ని ఆనుసరించి జరిగే కార్యక్రమం ప్రకారం దీనిని నిర్వహిస్తారు. ప్రయివేటు రంగానికి కూడా ఇందులో సముచిత స్థానం వుంటుంది.

పెట్రోలు గనుల ప్రాంతాలలో లభ్యమయ్యే సహజ వాయువు, క్రూడ్ ఆయిల్స్ పెట్రోలు శుద్ధి కర్మాగారాల నుంచి లభ్యమయ్యే నాఫ్తావంటి కడుపయోగ వాయువులు, ఫ్యూయల్ ఆయిల్‌ను వివిధ పెట్రోలియం రసాయనిక పరిశ్రమలకు ముడి పరకుగా పొదవుగాను, లాభదాయకంగాను ఉపయోగించే ఉద్దేశంతో పెట్రోలు శుద్ధి కర్మాగారాల సమీప ప్రాంతాలలో పెట్రో-కెమికల్ పరిశ్రమలను అభివృద్ధి చేయాలని తలపెట్టారు.

పెట్రో-కెమికల్ పరిశ్రమల నిర్మాణంలో జరగుతున్న ఆలస్యాన్ని గురించి కొన్ని వర్గాలవారు చేస్తున్న విమర్శలను గమనిం. ఇందనాలశాఖ పరిశీలించిందని, ముడి పరకు పన్నులు, వాటి ధర విషయంలో కలిగే ఇబ్బందులను ఈ విమర్శకులు గుర్తించలేదని. విదేశీ మారక ద్రవ్యం, సాంకేతిక విషయమైన చిక్కులుకూడా కలవని. వాటిని తొలగించడానికి కృషి జరుగుతున్నదని తెలుస్తున్నది.

పెట్రో-కెమికల్ పరిశ్రమల అభివృద్ధికి సమగ్ర పథకాన్ని అమలు జరపడానికి అవసరమైన వనరులు, లక్ష్యాలను గురించి అంతా వేసే కార్యక్రమంలో గమనం, ఇందనాల మంత్రిత్వశాఖ ప్రస్తుతం నిమగ్నమై వున్నది.

పెట్రో-కెమికల్ పరిశ్రమల రంగంలో ప్రభుత్వ, ప్రయివేటు రంగాలు జరుప వలసిన కృషి ఎక్కువగా వుండగలదని. అయితే ఈ రెండు రంగాలమధ్య సమన్వయం సాధించడానికి ఒక పథకం అవసరమని, రాగల కొద్ది సంవత్సరాలలో ఈ పరిశ్రమల అభివృద్ధికై ఒక పథకాన్ని రూపొందించడానికి సంవత్సరంకాలం పట్టవచ్చునని తెలుస్తున్నది.

ప్రింటింగ్ పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, మే 13 — ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంకేతిక విద్యాశాఖ ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలో నిర్వహించిన ప్రింటింగ్ పరీక్షలలో ఉత్తీర్ణులయిన అభ్యర్థులు :

కంపోజిటర్ (లోయర్ గ్రేడ్)

ప్రథమ శ్రేణి : హైదరాబాద్, 17 మాత్రమే.

ద్వితీయ శ్రేణి : హైదరాబాద్, 7, 9, 10 కర్నూలు, 35 మాత్రమే.

హైయ్యర్ గ్రేడ్

హైదరాబాద్, మరియు కర్నూలు : ఏ అభ్యర్థి ఉత్తీర్ణులు కాలేదు.

ప్రూఫ్ రీడర్స్ (లోయర్ గేడ్)

ప్రథమ శ్రేణి : హైదరాబాద్‌లో, 17 మాత్రమే.

ద్వితీయ శ్రేణి : హైదరాబాద్ : 18, 19 21, 28 కర్నూలు : అభ్యర్థు లెవరూ ఉత్తీర్ణులు కాలేదు.

హాయ్యర్ గ్రేడ్

హైదరాబాద్ : 22, 23, 27.

బుక్ బైండింగ్ (లోయర్ గ్రేడ్)

అభ్యర్థు లెవరు ఉత్తీర్ణులు కాలేదు

హైయ్యర్ గ్రేడ్‌లో మాత్రం. హైదరాబాద్ 28 వ నెంబరు గల అభ్యర్థి ఉత్తీర్ణులయ్యారు.

ప్రింటర్స్ వేర్ హౌసింగ్, (లోయర్ గ్రేడ్) మెషిన్ వర్క్స్ (లోయర్ గ్రేడ్) ప్రెస్ వర్క్స్ (లోయర్ గ్రేడ్) పరీక్షలలో అభ్యర్థులెవరూ ఉత్తీర్ణులు కాలేదు.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-3. Editor: Narla Venkateswararao

తెలుగు భాషాభివృద్ధి

హైదరాబాద్ సన్మాన సభలో శ్రీ కె. సీతారామయ్య సూచన

హైదరాబాద్, మే 13 — రష్యాలో స్థిరనివాస మేర్పరచుకున్న ఆంధ్ర శాస్త్రవేత్త డాక్టర్ కొలచల సీతారామయ్య గౌరవార్థం ఇక్కడ కృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయంలో విన్న సన్మానసభ ఏర్పాటు చేశారు.

పార్లమెంటు సభ్యులు డాక్టర్ బి. రామకృష్ణారావు ఈ సన్మాన సభకు అధ్యక్షత వహిస్తూ, డాక్టర్ సీతారామయ్య శాస్త్రీయ రంగంలో చేసిన కృషిని ప్రశంసించారు.

సన్మానానికి డాక్టర్ సీతారామయ్య జవాబు చెబుతూ, తాను ఎక్కడో సుదూరాన వున్న మాస్కోలో వుండడం జరిగినా, తెలుగు భాషాభివృద్ధినట ఎంతో ఆసక్తిని ప్రదర్శిస్తున్నట్టు తెలిపారు. తెలుగు భాషను మరింతగా అభివృద్ధిపరతవచ్చునని. సాంకేతిక పదబాలాన్ని ఇతర భాషలనుంచి గైకొనాలని ఆయన అన్నారు.

వచ్చే నెల ఆరవ తేదీన డాక్టర్ సీతారామయ్య ఇక్కడనుంచి మాస్కోకు బయలుదేరి వెడతారు.

డాక్టర్ సీతారామయ్య కొంతసేపు తెలుగులో ప్రసంగించారు.

శ్రీ గోరా శాస్త్రి డాక్టర్ కె. వీరభద్రరావు, శ్రీమతి వి. ఎస్ రామాదేవి ప్రభృతులుకూడా ప్రసంగించారు.

గత గురువారంనాడు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి. సారస్వత పరిషత్తు సంయుక్త ఆధ్వర్యాన ఆంధ్ర సారస్వత పరిషత్తు హాలులో డాక్టర్ సీతారామయ్యను సన్మానించారు సాహిత్య అకాడమీ ప్రచురించిన తెలుగు గ్రంథాలను శ్రీ దేవులపల్లి రామానుజరావు ఆయనకు బహూకరించారు.

పేద హరిజనులకు భూముల కేటాయింపు

భూదానోద్యమం కింద పది లక్షల ఎకరాలు పంచిపెట్టినట్టు వినోబా భావే వెల్లడి

కలకత్తా, మే 13—

భూదానోద్యమం కింద ఇంతవరకు స్వీకరించిన 40 లక్షల ఎకరాలలోను, సుమారు పది లక్షల ఎకరాల భూమిని మూడు లక్షలమంది హరిజనులకు పంచిపెట్టడం జరిగిందని ఆచార్య వినోబా భావే నిన్న ఇక్కడ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

సమాజంలో హరిజనులకు సముచిత స్థానం కల్పించే ఉద్దేశ్యంతో వారికి ఈ భూములను పంచడం జరిగిందని, అందువల్ల ఇది భూదానోద్యమంకంటె ముఖ్యమైన ముందడుగని ఆయన వివరించారు.

భూదానోద్యమం కింద బీహార్ రాష్ట్రం నుంచి ఎక్కువ భూమి సేకరించబడిందని, ఈ భూమి పంపిణీకి చర్యలు తీసుకొనబడుతున్నవని ఆయన తెలిపారు.

దేశ ప్రజల మధ్య అసమానతలు, దారిద్ర్య నిర్మూలన సమస్య ఇండియాకు పెద్ద సవాల్ అని వినోబాజీ అన్నారు.

దారిద్ర్యం మనకు ప్రధమ శత్రువుగా ఆయన అభివర్ణిస్తూ, మనం ఈ సవాలును అంగీకరించి, శాంతియుత మార్గాలద్వారా ప్రజాస్వామ్యం, సామ్యవాద లక్ష్యాలు సాధించాలన్న మార్గానికి భిన్నం కానటువంటి సర్వోదయ మార్గద్వారా ఈ సమస్యను పరిష్కరించగల సామర్థ్యం మనకు కలదని బదులు చెప్పాలని అన్నారు.

సర్వోదయ ఉద్యమాన్ని అధికారపూర్వకంగా గుర్తించడానికి చిహ్నంగా తనకు రాష్ట్ర ప్రభుత్వ అతిథిగా గౌరవించినందుకు ఆయన పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు

ఆచార్య వినోబా భావే మద్య నిషేధాన్ని గట్టిగా సమర్థించారు.

ఆర్థిక కారణం దృష్ట్యా, పశ్చిమ బెంగాల్ మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టలేకపోయిందన్న అభిప్రాయాన్ని తాను అంగీకరించలేనని ఆయన విలేకరులతో అన్నారు

అయితే ఈ విషయంలో ప్రజల సహకారం పూర్తిగా లేదని. చట్టంవల్ల ప్రయోజనం లేదని ఆయన చెప్పారు

ప్రభుత్వ అతిథిగా ఒక రోజు వుండడానికి నేటి ఉదయం ఇక్కడకు వచ్చినపుడు భూదానోద్యమ నాయకుడు ఆచార్య వినోబా భావేకు అపూర్వ స్వాగతం ఇవ్వబడింది.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. సి సేన్, పి. సి. సి అధ్యక్షుడు శ్రీ అతుల్య ఘోష్, కలకత్తా మేయర్ శ్రీ చిత్తరంజన్ దిబర్జీ ప్రభృతులు వినోబాజీకి స్వాగతం చెప్పారు.

అంబత్తూర్ వద్ద కేబుల్ ఫ్యాక్టరీ

మద్రాసు ముఖ్యమంత్రిచే 15 తేదీన శంకుస్థాపన

మద్రాసు, మే 13—ఇక్కడకు 12 మైళ్ళ దూరంలో అంబత్తూర్ వద్ద ఒమేగా కేబుల్ ఫ్యాక్టరీకి మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజ్ ఈ నెల 15 వ తేదీన శంకుస్థాపన చేస్తారు ఈ సందర్భంలో జరుగు సభకు మద్రాసు రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ ఆర్. వెంకటరామన్ అధ్యక్షత వహిస్తారు.

ఈ ఫ్యాక్టరీని ఒమేగా ఇన్సులేటెడ్ కేబుల్ కంపెనీ (ఇండియా) మద్రాసువారిచే అంబత్తూర్ వద్ద 52.8 ఎకరాల స్థలంలో నిర్మిస్తున్నారు

ఈ కంపెనీని 1959 లో ఏర్పాటు చేశారు. అయితే గత సంవత్సరం డిసెంబరులో ఈ కంపెనీ డైరెక్టర్లుగా కొత్తవారు ఎన్నికయ్యారు. కొత్త డైరెక్టర్స్ బోర్డుకు ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ ఎం. ఎన్. ఎం. వీరభద్ర చెట్టియార్ అధ్యక్షులు.

ఈ ఫ్యాక్టరీకి కెనడా కంపెనీ సాంకేతిక సహకారంతో కేబుల్స్ ఉత్పత్తి చేస్తారు. ఫ్యాక్టరీకి అవసరమయిన యంత్రాలు ఈ సంవత్సరం డిశంబర్ నెలలో రాగలవని అంతనా వేస్తున్నారు. వచ్చే సంవత్సరం ఎప్రిల్ నెలలో ఉత్పత్తి ప్రారంభించవచ్చు. ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి మొత్తం మూడు కోట్లరూపాయల పెట్టుబడిని అనుమతించారు.

కాకినాడలో "విజయపథం" ప్రదర్శన

హైదరాబాద్, మే 13— ఈనెల 18 వ తేదీ నుంచి 24 వ తేదీ వరకు ఏడురోజుల పాటు కాకినాడ సూర్య కళామందిర్‌లో "విజయపథం" ప్రదర్శన ఏర్పాటు చేస్తారు. కేంద్ర సమాచార, రేడియో శాఖ ప్రదర్శన విభాగంవారు దీనిని నిర్వహిస్తారు.

దుర్రాక్రమణదారులను గెంటివేయాలనే జాతీయ దీక్షను ఈ ప్రదర్శనలో వివిధ రూపాలలో ప్రస్ఫుటమవుతుంది. అరబ్ ఏషియా రంగంలో మన సైనికులు దుర్రాక్రమణదారులను ప్రతిఘటిస్తున్నవ్రుడు తీసిన చిత్రాలు మున్నగువాటిని ప్రదర్శిస్తారు. దేశ రక్షణ పాటవాన్ని పెంపొందించడానికి ఆర్థికాభివృద్ధిని సాధించవలసిన ఆవశ్యకతను కూడా వివిధ రూపాలలోను, చిత్రాల ద్వారాను ప్రదర్శిస్తారు.

ఒరిస్సాలో ఆకలివల్ల మరణాలు

పి. ఎస్. పి. నాయకుని ప్రకటన

నిరాధారమైనదని మంత్రి ఖండన

భువనేశ్వర్, మే 13 — ఒరిస్సా సప్లయిల శాఖ మంత్రి శ్రీ నీలమణి రౌత్రే నిన్న ఇక్కడ మాట్లాడుతూ, బాలసోర్ జిల్లాలో ఆకలివల్ల ముగ్గురు మరణించినట్టు ఆరోపిస్తూ ప్రజా సోషలిస్టు పార్టీ ఒరిస్సా శాఖ అధ్యక్షుడు చేసిన ప్రకటన పూర్తిగా నిరాధారమైన దన్నారు.

ఒరిస్సా అసెంబ్లీ కిందటి సమావేశంలో ఇదే విధమైన ఆరోపణ చేయడం ద్వారా ప్రభుత్వాన్ని అపఖ్యాతిపాలుచేయాలని ప్రజా సోషలిస్టు పార్టీ సభ్యులు ప్రయత్నించారని. కాని, సమగ్రమైన దర్యాప్తు జరిపిన పిమ్మట నిజం తెలియగా వారికి అశాభంగం కలిగిందని, వారు ఇప్పుడు తిరిగి ఆరోపిస్తున్న మూడు ఆకలి భావులలో ఒకటి పాతకేసు మాత్రమేనని, మిగిలిన రెండు కేసులు బాలసోర్ జిల్లాలోని బ్రోగా పోలీస్ స్టేషన్ ప్రాంతంలో సంభవించినట్టు వారు దుష్ప్రచారం చేస్తున్నారని ఆ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో పర్యటన ముగించుకొని తాను స్వయంగా తిరిగి వచ్చానని, తమ రాజకీయ ప్రత్యర్థులపై కోపం ప్రజా సోషలిస్టు పార్టీ వారు ఈ కట్టుకథను సృష్టించారని మంత్రి శ్రీ రౌత్రే వివరించారు.

పాట్నా హైకోర్టు ప్రధానన్యాయమూర్తి శ్రీ వి రామస్వామి మే 12వ తేదీన బీహార్ న్యాయశాఖాధికారుల సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ, చురుకుతనాన్ని, సామర్థ్యాన్ని, సమగ్రతను పెంపొందించుకొనాలని జుడిషియల్ అధికారులకు విజ్ఞప్తి చేసినట్టు పాట్నా వార్త.

బాయిలర్ అటెండెంట్స్ పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, మే 13— గత నెల 22 వ తేదీనుంచి 25 వ తేదీ వరకు విజయవాడ కేంద్రంలో నిర్వహించిన బాయిలర్ అటెండెంట్స్ పరీక్షలో ఈ దిగువ అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు :

ప్రథమ శ్రేణి : శ్రీ అనుమాల సూర్యనారాయణ, శ్రీ కె. వెంకటకలపతి.

ద్వితీయ శ్రేణి : శ్రీయుతులు బి. నరసింహమూర్తి, పిక్కిలి పిక్కయ్య, షేక్ అబ్దుల్లా, చిన్నం దానియేల్, తటవర్తి అప్పారావు, పొలిచెర్ల శామ్యూల్, మహమ్మద్ గౌస్, పల్లా పోలయ్య, తలమల్ల బుచ్చియ్య, శొప్పుచెట్టి సుబ్బారావు, బెల్లంకొండ సాంబశివరావు, గంటా పసంతరావు నక్కా అదినారాయణ, గంపా సోమరాజు, మంజూర్ షరీఫ్, నైయర్ కబీరుద్దీన్, తకుబుద్దీన్ బాబా సాహెబ్ సయద్, దసగిర్ భోదేర్ సాబ్ తొరగల్, విజాం మన్సూర్ నదవ్, అరికా రాములు, బెత సన్యాసిరావు, కోరాడ సింహాచలం, వీరపల్లి ములసయ్య, బందర్లంక బుచ్చిరాజు, షేక్ మహబూబ్, తకుబ్ అలీ, అబ్దుల్‌వహీద్ ఖాన్, ఉప్పులూరి నూకలమ్మ, వేగి జగన్నాథం, మరిశెట్టి కృష్ణ, పూడి పైడయ్య, మొదగల అప్పలనాయుడు, చవిశిన అప్పన్న, మాటూరి వన్నాని, గంగుమోలు నారాయణ, కర్నాటి లక్ష్మయ్య, నెల్లి అప్పలనాయుడు, మొత్రా సంజీవరావు, అన్నెపు వీరాస్వామి, ఎం. గంగరాజు, బసన్న హోనప్ప, బెల్లంకొండ రామకృష్ణయ్య, దాశెట్టి రామారావు, కర్రి స్వామి, అబ్దుల్ కరీం, పోరిశెట్టి వీరాస్వామి, అబ్దుల్ ఖాదర్, ఏ. సుభాన్‌ఖాన్, జి. ఈదుకొండలు, వి. బంగారి, మండా అబ్రహాం, కూచిపూడి రాములు.

శ్రీయుతులు వలిసల సుబ్బారావు, ఎన్. జాన్ విలియమ్, దాసరి సోమరాజు, దొమ్మేటి రామసుబ్రహ్మణ్యం, ఎన్. ఎస్. గణపతి, కందెన జోగులు, కొనతల అప్పారావు, బి సాంబశివరావు, కొనతల జగ్గారావు, పెనమంద్ర అయ్యతరామయ్య, పల్లా లక్ష్మీనారాయణ, పెద్దా అప్పన్న, మలూరి దస్తగిర్, బాలయ్య, భాషా మొహిద్దీన్, పప్పా రామదాస్, పునులూరి వెంకటేశ్వర్లు, దబ్బుకూటి కోటేశ్వరరావు, జొన్నా వెంకటేశ్వర్లు, కె. ప్రసాద్, ఇ. ఎం. చెన్నారెడ్డి, రాగిన సన్యాసి, షేక్ మస్తాన్‌సాహెబ్ పి. బారియ్య, వోలెటి మత్తయ్య, వంగపాటి అదినారాయణ, కొల్లూరు శాస్త్రి, షేక్ జానూ, బెల్లంకొండ రాధ, గంగి వెంకయ్య, మహమ్మద్ ఇలియాస్, కర్రి అప్పలరెడ్డి, పెదమెట్ట సుబ్బారావు, అద్దంకి కోటేశ్వరరావు బెజవాడ అబ్దుల్ సత్తార్, కందుకూరి రామయ్య, ఆపి అయ్యతరామయ్య, ఎం రాజారావు, మజ్జి అప్పలస్వామి, తాల్లపూడి నారాయణ, పి. కె. వాసుదేవన్ నాయర్, గుంటిపూడి సూర్యనారాయణ, పోతల ఆదినారాయణ, వాకోడ నారాయణరావు, వుగ్గిన సత్యం, రేకా వీరన్న, అల్లాడ సూర్యనారాయణ మండా సోమలింగం, వర్సా బసవయ్య, మద్దెల పురుషోత్తం, సుతకాని సామ్యూల్, మహమ్మద్ మస్తాన్, షేక్ హందాలీషా, పట్నం గోపయ్య, చౌటపరపు నారాయణ, కె. ఓ. ఇన్సీ, పుత్కాయల బలరామమూర్తి.

ఈజిప్ట్ విమాన ప్రమాదంలో 32 మంది దుర్మరణం

కయిరో, మే 13—కయిరో నుంచి అలెగ్జాండ్రియా వెడుతున్న ఒక ఈజిప్టు విమానం నైల్ డెల్టా ప్రాంతంలో నిన్న రాత్రి కూలిపోగా 32 మంది మరణించారని మధ్య ఆసియా వార్తా సంస్థ ప్రకటించింది.

దేశంలో రోడ్డురవాణా సత్వరాభివృద్ధికి చర్యలు

భారీ వాహనాలు నిర్మించే విషయాన్ని కేంద్రం పరిశీలిస్తున్నట్టు శ్రీ జగ్‌జీవన్‌రామ్ వెల్లడి

నాసిక్, మే 13—

దేశంలో రోడ్డు రవాణా సత్వరాభివృద్ధికి ఎక్కువ బరువు మోసుకొనిపోయే భారీ వాహనాలను నిర్మించే ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని రవాణా, కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడిక్కడ వెల్లడించారు.

ఈ వాహనాలు వది నుంచి 25 టన్నుల బరువును మోసికొని పోగలవని, దీనివల్ల నిర్వహణ వ్యయంలో పొదుపు ఆనరించబడగలదని ఆయన చెప్పారు.

శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఇక్కడ మహారాష్ట్ర రాష్ట్ర రోడ్డు సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్రంలోని రోడ్డు రవాణా అంశాల రాష్ట్రీయ రోడ్డు రవాణా అభివృద్ధికి ఆర్థిక సహాయం చేయవలసిందిగా వివిధ రాష్ట్రాలు నుంచి అభ్యర్థనలు చేరుతున్నవని, ఆర్థికస్థితి అవసరాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వవలసిన కారణంగా వారికి ఈ విషయంలో సహాయం అందజేయడం సాధ్యం కాదని చెప్పారు.

మహారాష్ట్ర, మైసూరు, కేరళ రాష్ట్రాలను కలుపుతూ పశ్చిమ తీరం రోడ్డు అభివృద్ధికి అవసరమయ్యే 18 కోట్ల రూపాయలు భరించడానికి కేంద్రం అంగీకరించిందని ఆయన తెలిపారు.

కేంద్ర రోడ్డు అభివృద్ధి నిధినుంచి మూడవ ప్రణాళిక కాలంలో ఏటా 48 లక్షల రూపాయలు మహారాష్ట్రకు లభించగలదని. పశ్చిమ బెంగాల్ తరువాత ఈ రాష్ట్రానికే అధిక వాటా లభిస్తుందని ఆయన అన్నారు.

పెట్రోలు వినియోగం ప్రాతిపదికపై కేంద్ర రోడ్డు అభివృద్ధి నిధినుంచి కేటాయింపులు చేసినందువల్ల, ఈ విషయంలో మహారాష్ట్రకు లాభించిందని ఆయన చెప్పారు.

మూడవ ప్రణాళిక కాలంలో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రం కేటాయింపులతో సుమారు 2.37 కోట్ల రూపాయల మేరకు రోడ్డు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్ట వచ్చునని. ఈ కేటాయింపులలో 1.44 కోట్ల రూపాయల మేరకు పథకాలను ఆప్పుడే మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

నాగపూర్ ప్రణాళికలో 1943 లో దేశంలో 8.31,000 మైళ్ళ ప్రాంతంలో రోడ్లు నిర్మాణాలక్ష్యంగా నిర్ణయించబడినదని, రెండవ ప్రణాళికాంతానికి ఈ లక్ష్యం అధికమించబడి ఇప్పుడు 4 40 626 మైళ్ళ ప్రాంతం మేరకు రోడ్లు నిర్మాణం జరిగిందని ఆయన వివరించారు.

ఈ విషయంలో కొన్ని రాష్ట్రాలు వెనుకంజ వేయగా, మరికొన్ని రాష్ట్రాలు లక్ష్యాన్ని మించి విజయం సాధించినవని. మహారాష్ట్ర రెండవ ప్రణాళిక అంతానికి 24,000 మైళ్ళ ప్రాంతంలో రోడ్లు నిర్మించిందని. మరి నాలుగు వేల మైళ్ళ పొడవు రోడ్ల నిర్మాణానికి, 2 609 మైళ్ళ ప్రాంతంలో ప్రస్తుతపు రోడ్ల అభివృద్ధికి ఈ రాష్ట్రం పథకాన్ని రూపొందిస్తున్నదని ఆయన తెలిపారు.

"మానవ కళ్యాణానికి పాటుపడండి"

లక్నో సభలో ప్రధాని నెహ్రూ విజ్ఞప్తి

లక్నో, మే 13 — ప్రజలు తమ ఒక్కరి మోక్షసాధనకు కాక సమాజ కళ్యాణానికి పాటుపడడానికి యత్నించాలని ప్రధాని నెహ్రూ నిన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

ఆర్య ప్రతినిధి సభ పద్మోత్సవాలకు శ్రీ నెహ్రూ నిన్న ఇక్కడ ప్రారంభోత్సవం చేస్తూ హిందూ మతం మోక్షాన్ని వ్యక్తులకే పరిమితమవ్వటికి తాను ఆ సిద్ధాంతాన్ని అంగీకరించానని చెప్పారు.

ప్రపంచ బాధలనుంచి ఒక వ్యక్తిని విముక్తం చేయడానికి కృషి జరిగితే తనకు అభ్యంతరం లేదని అయితే మహాత్మాగాంధి తన జీవిత కాలాన్ని అంతా మానవ కళ్యాణానికే వినియోగించారని ఆయన అన్నారు.

"ధర్మ" పదానికి ఆయన నిర్వచనమిస్తూ, విధి నిర్వహణను కూడా అది సూచిస్తున్నదని. ప్రపంచ పరివర్తనతో విధి నిర్వహణ కూడా మార్పు చెందుతున్నదని, దీనినే యుగ ధర్మమంటారని వివరించారు.

తాను మతవాదిని కాదని, అయినప్పటికి ధర్మానికి అ అర్థం మతాతీతమైనదని, కొంత మంది విద్యావేత్తలు కూడా యుగ ధర్మం ప్రాముఖ్యాన్ని అవగాహన చేసికొనలేకపోవడం దురదృష్టకరమైన విషయమని ఆయన అన్నారు.

ప్రతి వ్యక్తి నవయుగానికి అనుగుణంగా వ్యవహరించవలసి వుందని ఆయన చెప్పారు.

జనరల్ జె. ఎన్. చౌధురి

వచ్చేనెలలో నేపాల్ సందర్శన

ఖట్మాండూ, మే 13—ఇండియా పదాతిదళం అధిపతి జనరల్ జె. ఎన్. చౌధురి వచ్చే మాసారంభంలో ఖట్మాండూ సందర్శింతగలరని నిన్న ఇక్కడ తెలియవచ్చింది జనరల్ చౌధురి నేపాల్ ప్రభుత్వం ఆహ్వానంపై ఇక్కడకు వస్తున్నారు.

ఆయన నేపాల్‌లో వారం రోజులు వుంటారు.

నేపాల్ సర్వసైన్యాధ్యక్షుడు జనరల్ నీర్ షంషేర్, జనరల్ చౌధురిని ఆహ్వానించారు

40 కోట్ల "సూదులతో" అమెరికాచే కొత్తగా ఉపగ్రహ ప్రయోగం

"రోదసి సూదుల" బరిణెను భూమిచుట్టూ తిరిగే కక్ష్యలోకి ప్రయోగించినట్టు నేడిక్కడ లేబరేటరీ అధికారులు ప్రకటించారు.

లెగ్జింగ్టన్, మే 13—

ఈ సూదుల బరిణెను రోదసిలోకి ఎప్పుడు ప్రయోగించారో ఈ పరిశోధనాలయం వారు తెలియచేయలేదు.

ఈ బరిణెలో 40కోట్ల వరకు చిన్న రకం సూదు లున్నవట. ఈ సూదులనే "డిపోల్స్" అంటారు.

ఈ "సూదుల బరిణె"ను అమెరికా వైమానిక దళం వారు మే నెల 8 వ తేదీన కాలిఫోర్నియాలోని ఆర్‌గుయలో నుంచి ప్రయోగించినట్టు కిందటి వారంలో బ్రిటిష్ పత్రికలు ప్రకటించాయి.

అమెరికా వైమానిక దళంవారు ప్రపంచవారి వ్యాప్తమైన రేడియో కమ్యూనికేషన్ వద్దతిని ప్రవేశ పెట్టడానికి గల అవకాశాలగురించి పరిశోధనలు జరుపుతున్నారని మాసాచూసెట్స్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన లింకన్ లేబరేటరీ వారు తెలియజేశారు.

"రోదసి సూదుల" బరిణెలోని ప్రతి సూది ఒక "సూక్ష్మమైన వార్తా ఉపగ్రహం. పని చేయగలదన్న భావంతో వైమానిక దళం వారు ఈ ప్రయోగం జరుపుతున్నారని కూడా వారు వివరించారు.

అమెరికా వైమానిక దళంవారి తరపున ఈ లేబరేటరీ వారు ప్రయోగాలు జరుపుతున్నారు.

ఈ "డిపోల్స్" పొడవు ముప్పాతిక అంగుళం. వాటి మందం అంగుళంలో మూడవ వంతు. వాటిని భూ ప్రదక్షిణ జరపుతున్న ఉపగ్రహం నుంచి విడిచిపెట్టారట.

ఈ డిపోల్స్‌ను తయారు చేయడానికి 50 పౌనుల తీగను ఉపయోగించారు. ఈ డిపోల్స్ ద్వారా భూమిచుట్టూ అతి సూక్ష్మమైన సూదుల వలయాన్ని నిర్మించవచ్చునట

ఇట్టి డిపోల్స్‌ను కక్ష్యలోకి పంపడానికి అమెరికా 1961 అక్టోబర్ లో తొలి ప్రయత్నం జరిపింది. అయితే ఆ ప్రయత్నం విఫలమైంది. ప్రపంచంలోని వివిధ దేశాల శాస్త్రజ్ఞులు ఆ ప్రయోగాన్ని విరసించారు.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ, మే 13—

విజయవాడలో నేటి గరిష్ఠ ఉష్ణోగ్రత 108 ఫారెన్‌హైట్ డిగ్రీలు ఉన్నది.

[H] రాజధానిలో

హైదరాబాద్, మే 13— షహాలిబండ స్పెక్టర్ శ్రీ శివరావు ఈ కేసు దర్యాప్తుకు కిరసనాయిల్ దుకాణంలో గత గురువారం పర్యవేక్షించారు.

* * *

విశ్వకవి రవీంద్రనాథ్ టాగోర్ 102 వ జన్మదినోత్సవం మొన్న ఇక్కడ హైదరాబాద్ బెంగాలీ సమితి ఆధ్వర్యాన జరిగినది

ఆంధ్రప్రదేశ్ శాసన మండలి అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు ఈ సందర్భంలో రవీంద్ర భారతిలో జరిగిన సభకు అధ్యక్షత వహిస్తూ, రవీంద్రనాథ్ టాగోర్, జాతీయ పరిధిని అధిగమించిన మహాకవి అని, టాగోరు యుగం అయినికి భారతదేశంలో నూతన శకానికి ప్రతిబింబమని అన్నారు.

బెంగాల్ శాసన మండలి అధ్యక్షులు డాక్టర్ చటర్జీ స్రవంగిస్తూ, శాంతి వికేతన టాగోర్ విశ్వజనాత్మక కృషికి ప్రతిబింబమని పేర్కొన్నారు.

హైదరాబాద్ బెంగాలీ సమితి కార్యదర్శి శ్రీ ఎస్ ఎన్. సేన్ స్వాగతం చెప్పారు.

శ్రీ రజనీకాంతరావు. శ్రీ సునీల్‌రాయి. శ్రీ మల్లవరపు విశ్వేశ్వరరావుగారల టాగోరు గేయాలను తెలుగులోను, బెంగాలీలోను గానం చేశారు.

"ఋతురంగ" నృత్య నాటికను బెంగాలీ సమితికి చెందిన కళాకారులు ప్రదర్శించారు. విధ ఋతువులపై టాగోర్ రచించిన గేయాలను ఆధారంగా ఈ నృత్య నాటికను ప్రదర్శించారు. శ్రీ అజిత్‌ముఖర్జీ, డాక్టర్ నిమల్‌రాయిచౌధరి వందన సమర్పణచేశారు.

* * *

ఒక బాలుని అపహరించి, అసహజమయిన నేరం చేశారనే ఆరోపణపై సైయద్ హైదర్‌నక్వీ, మాజీ నగర మేజిస్ట్రేట్ శ్రీ యాదగిరిరావుకు అరుమాసాలు శిక్ష, వంద రూపాయలు జరిమానా విధించారు. బాలుని అపహరించారనే ఆరోపణపై మహమ్మద్ ఆస్జర్, మూస్వీ అనే వారికి చెరొక నెల కఠిన శిక్ష, 50 రూపాయల జరిమానా విధించారు.

నాంపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ గోపాల రెడ్డి ఈ కేసును దర్యాప్తు చేసి, చార్జి షీటును నాఖలు చేశారు. రివిజనల్ డిస్ట్రిక్ట్ ఇన్


రెక్స్
ఉచితము ! రెక్స్ స్క్వాష్ యొక్క ప్రతి అరుచుపు మరియు సువర్ణ రంగు మాతలకు ఒక అందమైన రెక్స్‌ట్రా ఉచ్చెనరు ఇవ్వబడును !
దగ్గిరుంచుకోండి
చల్లగా వుండండి
ORANGE SQUASH
కాన్స్